జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 271 | హైదరాబాద్, జులై 21 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# రెండో విడత గొర్రెల పంపిణీకి రూ. 6 వేల కోట్లు

హైదరాబాద్,జులై 20, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో వృత్తి జీవనం సబ్బండ వర్గాలను అనుసరించే కొనసాగుతున్నదని, కుల వృత్తులన్నీ బీసీ వర్గాలే నిర్వహిస్తున్ననేపథ్యంలో వారిని అన్ని రంగాల్లో ఆదుకోవడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రచించి కార్యాచరణ చేపట్టిందని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. అందులో భాగంగా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచి తెలంగాణ బీసీ వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్‌లో మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని త్వరలోనే చేపట్టాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మొదటి విడత ద్వారా రూ. 5 వేల కోట్లతో గొర్రెల పంపిణీ చేపట్టగా.. అద్భుతమైన ఫలితాలను ఇచ్చిందన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ కోసం రూ. 6 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు సీఎం తెలిపారు. ఈ నిధులను సమకూర్చాలని ఆర్థిక శాఖను కేసీఆర్ ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగిస్తున్న గొర్రెల యూనిట్‌ను అదే సంఖ్యతో కొనసాగించాలని సీఎం స్పష్టం చేశారు. దాంతో పాటు యూనిట్ (20o1) ధరను పెంచాలని సీఎం నిర్ణయించారు.

(మిగతా 2లో..)



## ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వీఆర్ఎస్‌కు ఆమోదం



హైదరాబాద్: తెలంగాణ సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకులాల సొసైటీ కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ స్వచ్ఛంద పదవీ విరమణ(వీఆర్ఎస్)కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఆయన దరఖాస్తును పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం పదవీ విరమణకు అనుమతిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. మూడు నెలలు ముందుగా నోటీస్ ఇవ్వాలన్న నిబంధనను ప్రభుత్వం మినహాయించింది. స్వచ్ఛంద పదవీ విరమణకు ఆమోదం తెలిపిన నేపథ్యంలో ప్రవీణ్ కుమార్‌ను విధుల నుంచి రిలీవ్ చేసింది. ఆయన స్థానంలో ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి రొనాల్డ్ రోస్‌ను గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శిగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# 42 లక్షల పీఎం కిసాన్ రైతులకు కేంద్రం భారీ షాక్!



న్యూఢిల్లీ, జులై 20, ప్రజాపాలన ప్రతినిధి:పీఎం కిసాన్ రైతులకు కేంద్రం భారీ షాక్ ఇచ్చింది. పీఎం-కిసాన్ పథకం కింద 42 లక్షల మందికి పైగా అనర్హులైన రైతులకు బదిలీ చేసిన సుమారు రూ.3,000 కోట్లను కేంద్రం రికవరీ చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు తెలిపింది. పీఎం కిసాన్ పథకం కింద, కేంద్రం ప్రతి ఏడాది రూ.6,000ను దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు మూడు సమాన వాయిదాలలో బదిలీ చేస్తుంది. అయితే ఈ పథకానికి రైతులు అర్హత సాధించాలంటే కొన్ని అర్హతా ప్రమాణాలు ఉన్నాయి. పీఎం కిసాన్ పథకం కింద డబ్బు పొందిన 42.16 లక్షల మంది అనర్హులైన రైతుల నుంచి రూ.2,992 కోట్లు రికవరీ చేయాల్సి ఉందని వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ మంగళవారం పార్లమెంటుకు ఇచ్చిన సమాధానంలో అంగీకరించారు.పీఎం కిసాన్ నుంచి అక్రమంగా నగదు పొందిన రైతుల గరిష్ట సంఖ్య అస్సాంలో 8.35 లక్షలుగా ఉంది, తమిళనాడులో - 7.22 లక్షలు, పంజాబ్ - 5.62 లక్షలు, మహారాష్ట్రలో - 4.45 లక్షలు, ఉత్తరప్రదేశ్ లో - 2.65 లక్షలు, గుజరాత్ లో - 2.36 లక్షలు. స్వాధీనం చేసుకోవలసిన డబ్బు అస్సాంలో రూ.554 కోట్లు, పంజాబ్ లో రూ.437 కోట్లు, మహారాష్ట్రలో రూ.358 కోట్లు, తమిళనాడులో రూ.340 కోట్లు, యుపీలో రూ.258 కోట్లు, గుజరాత్ లో రూ.220 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. "ఆధార్, పీఎఫ్ఎంఎస్ లేదా ఆదాయపు పన్ను

మిగతా 2లో..)

## గోవుల తరలింపుపై హైకోర్టు సంచలన తీర్పు




హైదరాబాద్: గోవుల తరలింపుపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. సరైన ధ్రువ పత్రాలు లేకుండా గోవులను నగరంలోకి తరలించేందుకు అనుమతి లేదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. పోలీసులతో పాటు గోరక్ష దళ్‌కు చెందిన ఒక వ్యక్తి చెక్ పోస్ట్ దగ్గర వాహనాలను తనిఖీ చేసేందుకు అనుమతి ఇచ్చింది. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయవచ్చని తెలిపింది. గోవుల తరలింపుపై పోలీసులకు గో రక్షకులు సమాచారం ఇవ్వాలని పేర్కొంది. గోరక్షకుల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై విచారించి కేసులు నమోదు చేయాలని తీర్పులో పేర్కొంది.

# బెజోస్ స్పేస్ జర్నీ సక్సెస్..

## 11 నిమిషాల్లో 105 కిలోమీటర్ల ప్రయాణం



వాషింగ్టన్ : అమెజాన్ సంస్థ అధినేత జెఫ్ బెజోస్ అంతరిక్ష ప్రయాణం విజయవంతంగా ముగిసింది. 11 నిమిషాల్లో 105 కిలోమీటర్లు ప్రయాణించి భూమికి తిరిగివచ్చారు. బెజోస్ వెంట మరో ముగ్గురు కూడా అంతరిక్ష ప్రయాణం చేశారు. భారత కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం 6.42 నిమిషాలకు పశ్చిమ టెక్సాస్ నుంచి రోదసీలోకి బయల్దేరిన బ్లూ ఆరిజిన్ సంస్థకు చెందిన న్యూ షెపర్డ్ స్పేస్ క్రాఫ్ట్.. తిరిగి 11 నిమిషాల్లో భూమికి చేరుకున్నది. సాధారణ మనుషులు కూడా అంతరిక్ష యాత్రలు చేయాలన్న ఉద్దేశంతోనే బెజోస్ ఈ యాత్రను చేపట్టినట్లుగా బ్లూ ఆరిజన్ సంస్థ వెల్లడించింది.గాలిలోకి ఎగరడానికి 45 నిమషాల ముందు అంతరిక్ష ప్రయాణం చేయనున్న నలుగురు స్పేస్ షిప్‌లో ఆసీనులయ్యారు. స్పేస్ షిప్‌లో ప్రయాణానికి సంబంధించిన విశేషాలను తెలుసుకునేందుకు ముందస్తుగా శిక్షణ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటుచేశారు. వ్యోమనౌక గాల్లోకి లేచిన 3 నిమిషాలకు బెజోస్ ప్రయాణిస్తున్న క్యాప్సూల్.. స్పేస్ క్రాఫ్ట్ నుంచి విడిపోయింది. ఈ క్యాప్సూల్ కేవలం 4 నిమిషాల్లోనే సముద్ర మట్టానికి 105 కిలోమీటర్ల దూరంలోని కార్మాన్ లైన్‌ను దాటింది. సరిగ్గా 10 నిమిషాల తర్వాత క్యాప్సూల్ భూమిపైకి విజయవంతంగా తిరిగొచ్చింది. ప్యారాచూట్ సాయంతో క్యాప్సూల్ ఎడారిలో దిగగానే బ్లూ ఆరిజిన్ సంస్థకు చెందిన నిపుణులు, ఉద్యోగులు బెజోస్ వద్దకు చేరుకుని ఆలింగనం చేసుకుని అభినందనలు తెలిపారు.అంతరిక్ష పర్యాటకంలో కీలక అడుగుగా భావించే జెఫ్ బెజోస్ స్పేస్ క్రాఫ్ట్ ప్రయోగం విజయవంతమైంది. ఈ స్పేస్ క్రాఫ్ట్‌లో జెఫ్ బెజోస్‌తో పాటు బెజోస్ సోదరుడు మార్క్, పైలట్ వాలీ ఫంక్, అంతరిక్ష యానం చేస్తున్న అతి పిన్న వయస్కుడైన ఆలివర్ డెమెన్ ఉన్నారు. న్యూ షెపర్డ్ స్పేస్ క్రాఫ్ట్‌లో మనుషులు ప్రయాణించడం ఇదే మొదటిసారి. ఈ నెల 11 న రిచర్డ్ బ్రాన్సన్‌కు చెందిన వర్జిన్ స్పేస్ షిప్ విజయవంతంగా ఆకాశంలోకి దూసుకెళ్లింది. ఈ స్పేస్ షిప్ కేవలం 85 కిలో మీటర్లు మాత్రమే ప్రయాణించింది. దీనిలో భారత సంతతికి చెందిన బండ్ల శిరీష కూడా ప్రయాణించింది.

# తెలంగాణలో భూముల విలువ పెంచుతూ ఉత్తర్వులు జారీ



హైదరాబాద్ : రాష్ట్రంలో భూముల విలువ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, ఆస్తుల మార్కెట్ విలువలను పెంచుతూ మంగళవారం సీఎస్ సోమేశ్‌కుమార్ జీవో జారీ చేశారు. నూతన ధరలు ఈ నెల 22 నుంచి అమలులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో పాత ధరల్లో రిజిస్ట్రేషన్లకు ఇంకా ఒక్క రోజే మిగిలి ఉండడంతో భూముల క్రయ విక్రయాల నిమిత్తం జనాలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు పోటెత్తారు.వ్యవసాయ భూముల విలువలు మూడు స్లాబులుగా(50 శాతం, 40 శాతం, 30 శాతం) పెంచుతూ నిర్ణయం వెలువరించారు. వ్యవసాయ భూముల కనిష్ట విలువ ఎకరాకు రూ.75 వేలు పెంపు. ఓపెన్ ప్లాట్ల విలువను మూడు స్లాబుల్లో(50 శాతం, 40 శాతం, 30 శాతం) పెంచారు. ఓపెన్ ప్లాట్ల కనీస ధర చదరపు గజం రూ.100 నుంచి రూ.200 పెంపు. అదే అపార్ట్‌మెంట్ ఫ్లాట్ల విలువను చదరపు అడుగుకు 20 శాతం, 30 శాతంగా పెంచారు. ఫ్లాట్ల కనీస విలువ చదరపు అడుగుకు రూ.800 నుంచి రూ.వెయ్యికి పెంపు. భూముల విలువలకు సంబంధించిన ఏవైనా సమస్యలపై సంప్రదించాల్సిన టోల్‌ఫ్రీ నంబర్ 1800 599 4788. ఈమెయిల్ చిరునామా ascmro@telangana.govt.in.

రాష్ట్రంలో ఏడేండ్ల తర్వాత తొలిసారి భూముల విలువను ప్రభుత్వం సవరించింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత ఇప్పటివరకు భూముల విలువ పెంపు, సవరణ జరుగలేదు. రిజిస్ట్రేషన్ చార్జీలు కూడా యథావిధిగా ఉన్నాయి. కానీ బహిరంగమార్కెట్‌లో భూముల విలువలు బాగా పెరిగాయి. వీటన్నింటినీ పరిశీలించిన ప్రభుత్వం ఈసారి కొంతమేరకు భూముల విలువను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రజలపై భారం పడకుండా పట్టణాలు, నగరాలవారీగా భూముల విలువను పెంచింది.

# కోకాపేట, ఖానామెట్ భూముల వేలంపై ఆరోపణలు నిరాధారం

హైదరాబాద్ : కోకాపేట, ఖానామెట్ భూముల వేలంపై వస్తున్న ఆరోపణలు నిరాధారం అని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్నది. ఈ మేరకు ఆ భూముల వేలంపై ప్రభుత్వం వివరణ ఇచ్చింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున హెచ్ఎండీఏ, టీఎస్ఐఐసీ ఇటీవల చేపట్టిన భూముల వేలంలో విధానపరమైన అవకతవకలు జరిగాయని కొన్ని వార్తా పత్రికలలో వచ్చిన కథనాలపై రికార్డుల ఆధారంగా ప్రజలకు తెలుపాల్సిన బాధ్యత ఉన్నదని ప్రభుత్వం భావిస్తోంది.నివాస, వాణిజ్య, సంస్థాగత, ప్రజా అవసరాలకు సంబంధించి ప్రభుత్వ భూములను వేలం వేయడం అనేది గతంలో ఉమ్మడి రాష్ట్రంలోనూ, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్నది. ఢిల్లీలోని డెవలప్‌మెంట్ అథారిటీ, మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ లాంటి వివిధ రాష్ట్రాల్లో ఇలాంటి ప్రక్రియ నిరంతరం జరుగుతుంది. రెవెన్యూ సముపార్జన అనేది దీని ముఖ్య ఉద్దేశ్యంగా అనిపిస్తున్నప్పటికీ, పట్టణాల్లో ప్రణాళికబద్ధమైన వృద్ధి, పట్టణాల్లో రోజు రోజుకు పెరుగుతున్న నివాస, వాణిజ్య సంబంధమైన అవసరాలను తీర్చడం దీని ముఖ్య ఉద్దేశం అని ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది.ఈ ఏడాది జులై 5, 16వ తేదీల్లో జరిగిన వేలంలో కోకాపేట్‌కు సంబంధించి 49.45 ఎకరాల విస్తీర్ణం గల స్థలం 8 ప్లాట్లుగా, ఖానామెట్‌లో 15.01 ఎకరాల విస్తీర్ణం గల స్థలం 5 ప్లాట్లుగా వేలం వేసినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. ఈ వేలం పాటను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిర్వహించామని తెలిపింది.కోకాపేట, ఖానామెట్ భూముల వేలంపై ఆరోపణలు నిరాధారం. భూముల వేలం పారదర్శకంగా జరిగింది. వేలంలో పాల్గొనకుండా ఎవరినీ నియంత్రించలేదు. ఎవరైనా ఒక బిడ్‌ను ప్రభావితం చేస్తారనేది అపోహే. ఆన్‌లైన్‌లో 8 నిమిషాల పాటు వేలం పాటకు అవకాశం ఉంటుంది. 8 నిమిషాలు ఎవరూ ఆసక్తి చూపకపోతేనే బిడ్ ఖరారు అవుతుంది. ప్లాట్ల ధరల్లో వేర్వేరు ధరలు ఉండటంలో ఆశ్చర్యం లేదు. భూముల వేలానికి స్విస్ ఛాలెంజ్ పద్ధతి సరికాదు. స్విస్ ఛాలెంజ్ పద్ధతి పోటీని కొందరికే పరిమితం చేస్తుంది. ఆరోపణలపై పరువు నష్టం చర్యలు తీసుకుంటాం. వేలం గురించి నెల రోజులుగా ప్రచారం చేస్తున్నాం. పోటీని నివారించారని, రెవెన్యూ తగ్గించారనే ఆరోపణలు నిరాధారం. కొన్ని సంస్థలకు మేలు చేశారన్న ఆరోపణలు నిరాధారం అని ప్రభుత్వం స్పష్టం చేసింది.

PAY BACK TO SOCIETY — SNEHA CLUB | SNEHA MACS

## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# కోరుట్ల పట్టణంలో రోడ్లు గుంతల మయం



కోరుట్ల, జూలై 20 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల పట్టణం నియోజకవర్గం అయినా కనీస సౌకర్యాలు కొరవడ్డాయి.అధ్వాన స్థితిలో ఉన్న రోడ్లు పట్టణ వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అడుగడుగునా గుంతలతో నిత్యం నరకం చూస్తున్నారు.ఇటీవల వర్షాలకు దెబ్బ తిన్న రోడ్లను సైతం మరమ్మతులు చేయక అవస్థలు తప్పడం లేదు.రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం కోసం ప్రభుత్వం లక్షలాది నిధులు వెచ్చిస్తున్నామని చెబుతున్నప్పటికి కోరుట్లలో ప్రధాన రహదారులతో పాటు శివారు ప్రాంతాల్లో అంతర్గత రోడ్లు అస్తవ్యస్థంగా మారింది.కోరుట్ల పట్టణంలోని అనేక ప్రాంతాల్లో సీసీ రోడ్డు చేడిపోయి గుంతల మయంగా తయారై పాదచారులు, వాహన దారులు తీవ్రఇబ్బంధులు ఎదురవుతున్నాయి.గుంతలమయంగా తయారైన రహదారుల వల్ల అనేక మంది ప్రమాదాలకు గురవుతున్నప్పటికి సమస్యనుపరిష్కారించడంలో ఇటు అధికారులు,అటు ప్రజాప్రతినిధులు నిమ్మకునీరెత్తినటు వ్యవహరించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి జల్లులు కురిసిన పట్టణంలోని అనేక ప్రాంతాల్లో రోడ్లన్ని బురదమయంగా మారికాలినడకన వెళ్ళలేని పరిస్థితి నెలకొంది.పట్టణంలో ప్రధానంగా ప్రకాశంరోడ్,భీమునిదుబ్బ, ఝాన్సీరోడ్, ఆనంద్‌నగర్, బిలాల్‌పుర, అల్లమయ్య గుట్ట, అయిలాపూర్ రోడ్,గాంధీరోడ్, ముత్యాలవాడ,వేములవాడ రోడ్, తదితర ప్రాంతాల్లో పలు వీధుల్లో సీసీ రోడ్లు లేకపోవడంతో పాటు అంతర్గతరోడ్లు చేడిపోవడంతో పాటు మురికి కాలువలు సక్రమంగా లేక వర్షాలు కురిసిన సందర్భాల్లో రోడ్లపై వర్షపు నీటితో పాటు మురికినీరు చేరి రోడ్డంతా బురదమాయంగా మారి అధ్వాన్నంగా తయారవుతున్నాయి. కోరుట్ల,వేములవాడ రోడ్‌లో సుమారు కిలో మీటర్‌వరకు రోడ్డంతా గుంతల మాయంగా తయారై ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురతున్నాయి. పట్టణంలో అనేక ప్రాంతాల్లోవర్షకాలంలో వర్షం కురిస్తే రహదారుల గుండా నడువలేని పరిస్థితి ఏర్పడుతుంది. దీనికి తోడు ఇటీవల మిషన్ భగీరథ పైప్ లైన్‌ల కోసం తవ్వకాలు జరిపిన ప్రాంతాల్లో తవ్విన గుంతలను నామమాత్రంగా మూసివేయడంతో రోడ్లు చేడిపోయి, గుంతలుగా తయారయ్యాయి. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్డు సైతం పూర్తిగా దెబ్బతిన్నా అధికారులు పట్టించుకోవట్లేదు. ఇటీవల వర్షాలకు రహదారులు అన్నీ అధ్వానంగా మారిపోయాయి. ఇందువల్ల ఆదారిలో నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులుపట్టించుకోవట్లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కార్మికులను పట్టించుకొని రైస్ మిల్ యజమాన్యం: రామక్రిష్ణ



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, జులై 20/ప్రజాపాలన ప్రతినిధి గ్రామం పోచారం.విశ్వనాథ్ రైస్ మిల్ విద్యుత్ ఘాతానికి గురైన అఫ్జల్ కు వెంటనే న్యాయం చేయాలని ధర్నా.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదం జరిగిందని ప్రజల డిమాండ్.నాయకులు ధర్నాకు దిగిన స్పందించని రైస్ మిల్ యజమాన్యం.ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామపంచాయతీ లోని విశ్వనాథ్ రైస్ మిల్లు వద్ద శనివారం నాడు ఉదయం 8:30 గంటలకు ట్రాన్స్ఫారం వద్ద రిపేర్ చేస్తున్నప్పుడు విద్యుదాఘాతానికి గురైన ఉప్పరి గూడా గ్రామానికి చెందిన సయ్యద్ అబ్దుల్ తీవ్ర గాయాల పాలై హైదరాబాద్ నగరంలో ఉస్మానియా హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. విశ్వనాథ్ రైస్ మిల్లు వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ రిపేర్ కి స్థానిక లైన్మెన్ అందుబాటులో లేకపోవడం వల్ల ప్రైవేటు వ్యక్తి అయినా సయ్యద్ అఫ్జల్ ను తీసుకు రావడం జరిగింది. రిపేర్ చేస్తున్న సమయంలో విద్యుత్ ప్రమాదానికి గురి కావడం జరిగింది. ఈ ప్రమాదంలో అబ్దుల్ చెయ్యి తీసివేయడం జరిగింది, కాలు వెన్నెముక, తల కు తీవ్ర గాయాలయ్యాయి ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న స్థానిక ప్రజా ప్రతినిధులు ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, ఉప్పరిగూడ గ్రామ సర్పంచ్ బూడిదరామ్ రెడ్డి, ఉప సర్పంచ్ నరసింహారెడ్డి, పోరెడ్డి అర్జున్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ మున్సిపల్ అధ్యక్షుడు బోసు పల్లి వీరేశం, దండె శ్రీశైలం తదితర పార్టీ నాయకులు పార్టీలకు అతీతంగా అఫ్జల్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుకుంటూ విశ్వనాథ్ రైస్ మిల్లు వద్ద మంగళవారం నాడు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్ మాట్లాడుతూప్రమాదానికి గురైన అఫ్జల్ కుటుంబానికి రైస్ మిల్ యాజమాన్యం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని వారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఉప్పరిగూడ సర్పంచ్ బూడిద రాంరెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ వద్ద రిపేర్ చేయడానికి తిరుపతి అనే వ్యక్తి అఫ్జల్ ను తీసుకు రావడం జరిగింది. రిపేర్ చేస్తున్న సమయంలో ప్రమాదం జరిగి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ లో చూపించడం జరిగింది, అక్కడి నుండి నగరంలోని ఉస్మానియా హాస్పిటల్ కి తరలించడం జరిగింది. విద్యుత్ ప్రమాదాల గురించి అనేకసార్లు జనరల్ బాడీ మీటింగ్ లో చెప్పడం జరిగింది. స్థానిక ఏఈ, విద్యుత్ పట్టించుకోవడంలేదని విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి అఫ్జల్ ను విద్యుత్ ఉద్యోగిగా గా భావించి అతనికి ప్రభుత్వం తరఫున నష్టపరిహారం చెల్లించాలని అలాగే రైస్ మిల్ యాజమాన్యం వెంటనే స్పందించి నష్టపరిహారం చెల్లించాలని సంఘటన జరిగి మూడు రోజులు గడుస్తున్నా యాజమాన్యం స్పందించకపోవడం పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంతమంది ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు ఉద్యోగులు ధర్నా చేస్తున్న యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు పట్టించుకోకుండా ఉంటే చట్టప్రకారం యాజమాన్యంపై చర్య తీసుకుంటామని అలాగే విద్యుత్ సిబ్బంది కూడా ట్రాన్స్ఫార్మర్ల వద్ద రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

స్థానిక ఎస్ఐ కె.నాగేందర్ యజమానికి ఫోన్ చేసి మాట్లాడగా యాజమాన్యం రైస్ మిల్లు వద్దకు రావడానికి అంగీకరించలేదు రైస్ మిల్లు వద్ద కాకుండా మరెక్కడైనా మాట్లాడదాం అని యాజమాన్యంపోలీసులతో తెలిపారు.

# టార్గెట్ సోనియా...!



ఎక్కడ ఎటువంటి అస్త్రాన్ని ప్రయోగించాలో భారతీయ జనతాపార్టీకి బాగా తెలుసు. అందుకే ఎంతటి ప్రత్యర్థులపైన అయినా విజయం సాధిస్తోంది. ఎటువంటి పట్టు లేని ప్రాంతాల్లో సైతం దూసుకుపోతోంది. ఈశాన్య రాష్ట్రాలు మొదలు దక్షిణ బారతం వరకూ విస్తరించింది. ఉత్తరప్రదేశ్ ను వడిసిపట్టేసింది. కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెసు కుటుంబానికి ఆయువుపట్టుగా ఉన్న రెండు నియోజకవర్గాలు అమేథీ, రాయ్ బరేలీ. గత ఎన్నికల్లో అమేథీని ఢీకొట్టి రాహుల్ ను పడగొట్టేసింది. తాజాగా రాయ్ బరేలీలో సోనియాకు చెక్ పెట్టే 'దిశ'లో పావులు కదుపుతోంది. ఎంతటి సవాల్ నైనా నవ్వుతూ స్వీకరించే ఫైర్ బ్రాండ్ స్మృతి ఇరానీని సోనియాపై ప్రయోగిస్తోంది. అమేథీలో రాహుల్ ను ఓడించింది. సోనియాపై కూడా స్మృతి ఇరానీనే పోటీకి దింపే ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. స్మృతికి పెద్దగా సంబంధం లేని రాయ్ బరేలీలో జిల్లా అభివృద్ధి సహకార సమన్వయ సంఘం (దిశ) కు ఛైర్ పర్సన్ గా స్మృతి ఇరానీని ప్రభుత్వం నియమించింది. సాధారణంగా స్థానిక ఎంపీని ఈ కమిటీకి అధ్యక్ష స్థానంలో కూర్చోబెట్టడం ఆనవాయితీ. దానిని తోసిరాజంటూ కేంద్రమంత్రికి బాధ్యత ఇవ్వడంలోనే పార్టీ ఎత్తుగడ అర్థమవుతోంది. దాంతో సరిపెట్టలేదు. సోనియాను ఆమెకు సహ అధ్యక్షురాలిగా ఉత్తర్వులిచ్చారు. ఇది కచ్చితంగా కాంగ్రెసు అగ్రనాయకురాలిని అవమానించడమే.కాంగ్రెసు పార్టీ ఉత్తరప్రదేశ్ లో నామ్ కే వాస్తేగా మారిపోయి చాలా కాలమైంది. అయినా అమేథీ , రాయబరేలీ నుంచి ఆ పార్టీ అగ్రనాయకులు ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. 2014 వరకూ మిగిలిన పార్టీలు కూడా ఆ స్థానాలవైపు వెళ్లలేదు. అక్కడ అనవసరంగా ఖర్చు పెట్టడం, సమయం వృథా చేసుకోవడం అనవసరమని బీఎస్పీ, ఎస్పీ వంటి పార్టీలు పెద్దగా పట్టించుకోలేదు. గాంధీ కుటుంబం ఆ ప్రాంతంపై అంతగా పట్టు సాధించింది. తొలిసారిగా స్మృతి ఇరానీని బీజేపీ రాహుల్ గాంధీపై బరిలోకి దింపింది. అప్రతిహతంగా విజయం సాధిస్తాడనుకున్న రాహుల్ కు స్మృతి ఇరానీ చుక్కలు చూపించింది. సామాన్యుల్లో ఒకరిగా కలిసి పోయి, నియోజకవర్గమంతా కలియతిరిగింది. నియోజకవర్గం తనకు కొత్త అయినా కలివిడితనంతో ప్రజల్ని ఆకట్టుకుంది. ఇలాంటి ప్రతినిధి తమకు కావాలి కదా, అనిపించేలా చేసుకుంది. గాందీ కుటుంబం చూస్తే నియోజకవర్గం లో గెలవడం మినహా పెద్దగా నియోజకవర్గం మొహం చూడరు. అయినా వారిని ప్రజలు గెలిపిస్తూ వచ్చారు. స్మృతి ఇరానీ దెబ్బను కాచుకుంటూ చచ్చీచెడి రాహుల్ 2014లో గట్టెక్కారు. మళ్లీ 2019లో ఇరానీ పోటీ చేయడంతో అదృష్టం తారుమారైంది. తాను నెగ్గకపోయినా అయిదేళ్లూ ఆ నియోజకవర్గంతో టచ్ లో ఉన్నారు స్మృతి. ఓడిపోయాక పలుసార్లు పర్యటించారు. ఇదంతా ఆమెకు కలిసి వచ్చింది. యువరాజునే ఓడించి ఆమెకు పట్టం గట్టారు అమేథీ ప్రజలు. సామాన్య ఓటర్లు స్మృతిని తమతో ఐడెంటిఫై చేసుకోవడమే ఈ విజయానికి కారణం.అమేథీలో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన స్మృతి ఇరానీకి గెలుపోటములతో నిమిత్తం లేదనే చెప్పాలి. పనిచేసుకుంటూ పోతుంటారామె. అదే ఆమె సక్సెస్ కు కారణం. రిస్క్ తీసుకోవడానికి ముందుంటారు. ఎదురుదెబ్బలు ఎన్ని తిన్నా మళ్లీ పడిలేచిన కెరటంలా పోరాడుతుంటారు. ముక్కుసూటిగా , స్పష్టంగా వ్యవహరించే ఆమెకు బీజేపీలో చాలా ఆకర్షణ ఉంది. నిజానికి మోడీ, అమిత్ షా లకు ఆమె పట్ల పెద్దగా సదభిప్రాయం లేదు. కానీ పార్టీలో ఉన్న క్రేజ్. కష్టించే తత్వం స్మృతి ఇరానీకి అవకాశాలు కల్పిస్తున్నాయి. పంతం, పట్టుదల, మొండితనం , ఓటమికి వెరవని తత్వం కారణంగానే సోనియా నియోజకవర్గమైన రాయ్ బరేలీకి ఆమెను పంపించారు. అక్కడ పాగా వేయాలనుకుంటున్నారు. రాయ్ బరేలీ 'దిశ'ఛైర్ పర్సన్ గా ఇరానీ ఎటువంటి ముద్ర వేస్తారనే దానిపైనే నియోజకవర్గ ప్రజల ఆదరణ ఆధారపడి ఉంటుంది. సమాజ్ వాదీ, బహుజన సమాజ్ వంటి పార్టీలు చేయని సాహసానికి బీజేపీ శ్రీకారం చుట్టింది. కానీ స్థానిక ఎంపీకి ఇవ్వాల్సిన గౌరవ స్థానాన్ని మాత్రం రాజకీయ కారణాలతో కబ్జా చేసింది.అమేథీ, రాయ్ బరేలీ లకు రాహుల్, సోనియా ప్రాతినిధ్యం వహిస్తున్నప్పట్నుంచి ఆ నియోజకవర్గాల బాగోగులను ప్రియాంక చూసుకుంటున్నారు. రాహుల్, సోనియా 1998 నుంచి పూర్తి స్థాయిలో పార్టీ కార్యకలాపాల్లో బిజీ అయిపోయారు. వారికి ప్రతినిధిగా ఈ నియోజకవర్గాలకు అవసరమైన అభివృద్ధి పనులు, ఎన్నికల నిర్వహణ, కార్యకర్తలతో సంబంధాలు, ప్రచారం వంటి వాటికి ప్రియాంక అనుసంధాన కర్తగా ఉంటుండేవారు. సోనియా తర్వాత రాయ్ బరేలీకి ప్రియాంక ను బరిలో దింపుతారని కాంగ్రెసు వర్గాలు సైతం భావిస్తున్నాయి. 2024లోనే సోనియా ఆరోగ్యకారణాలతో పోటీ నుంచి విరమించుకుని ప్రియాంకకు అవకాశం ఇవ్వవచ్చనే వాదన ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో ముందు జాగ్రత్తగా వారసత్వానికి చెక్ పెట్టాలనే దిశలో బీజేపీ స్మృతి ఇరానీని రంగంలోకి దింపింది. కాంగ్రెసు పార్టీకే కాదు, ప్రియాంకకు కూడా ఇదొక పెద్ద సవాల్. ఒకవేళ సోనియా పోటీ చేసినా ఎన్నికల బాధ్యతలను చూడాల్సింది ప్రియాంకనే. అందువల్ల ముగ్గురు మహిళల మధ్య రాజకీయ పోరులో నియోజకవర్గం మొగ్గు ఎటు ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారుతుంది. ఇక్కడ గట్టిగా పోటీ నివ్వాలనే ఉద్దేశంతోనే లోక్ సభ ఎన్నికలకు మూడేళ్ల ముందు నుంచే బీజేపీ సిద్ధమవుతోంది.

## జగిత్యాల జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ, సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ మంజూరు

### ధన్యవాదాలు తెలుపుతు దరూర్ క్యాంప్ లో ఏర్పాటు చేయాలని సీఎం కు వినతి

### మున్సిపల్ ఛైర్పర్సన్ బోగ శ్రావణిప్రవీణ్



జగిత్యాల, జులై 19 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ, సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ ను మంజూరు చేసినందులకు పట్టణ ప్రజల తరుపున మరియు మునిసిపల్ పాలక వర్గం పక్షాన సీఎం కేసీఆర్ కు మున్సిపల్ ఛైర్పర్సన్ బోగ శ్రావణి ప్రవీణ్ ధన్యవాదములు తెలియజేశారు. ఛైర్పెర్సన్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణములో ధరూర్ క్యాంపులో 100 పడకల మాత శిశు కేంద్రం సూపర్ స్పెషాలిటి హాస్పిటల్, దయాగ్నోసిస్ కేంద్రం, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని ఇక్కడే కలెక్టర్ భవన సముదాయాలు ఉన్నందున ప్రభుత్వ మెడికల్ కాలేజీ మరియు సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ ను ఇక్కడే ఏర్పాటు చేసినట్లైతే మెడికల్ హబ్ గా మారె అవకాశంఉందని సీఎం కేసీఆర్ కు వినతిపత్రం రాసమని అన్నారు. ఇందుకు రాజకీయ పార్టీలకు అతీతముగా బిజెపి, ఎం.ఐ.ఎం పార్టీల కౌన్సిలర్లు కూడా ఏకాభిప్రాయం తెలియజేశారని తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మరియు గౌరవ కౌన్సిల్ సభ్యులు మరియు కో-ఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

## 2023లో భారతీయ జనతా పార్టీ అధికారం లక్ష్యం



ఇబ్రహీంపట్నం, జూలై 20 (ప్రజాపాలన ప్రతినిధి): మండల అధ్యక్షుడు బట్టు జకరయ్య ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యవర్గ సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 2023లో అధికారమే లక్ష్యంగా పని చేయాలని అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్యాబినెట్ లో ఎస్సీ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మంత్రి పదవులను కట్టబెట్టడం జరిగింది నరేంద్ర మోడీ ఇస్తున్న టువంటి బియ్యం కూడా సరిగ్గా పని చేయని ప్రభుత్వం గద్దె దించాలని అవసరముందని అన్నారు అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆగస్టు 9 చేస్తున్నా పాదయాత్ర ప్రతి మండలం నుండి 20 మంది కార్యకర్తలు సన్నద్ధం కావాలని ఉద్దేశం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ జేన్ వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్ మెట్పల్లి కోఆప్షన్ సభ్యుడు సుఖేందర్ గౌడ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర సభ్యులు కొక్కు గంగాధర్ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రెడ్డి దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్ కిసాన్మోర్చా బాయి లింగారెడ్డి,మహేష్ మండల ప్రధాన కార్యదర్శి బండి గోపాల్, రణధీర్ ఉపాధ్యక్షులు వై బాలు, ఉడత రాజు, పతంగి వెంకటేష్, చాట్ల రమేష్, ఎడపల్లి రాజారెడ్డి, వివిధ మోర్చా అధ్యక్షులు తేలు కంటి గంగాధర్, మాలేపు శ్రీనివాస్, బోడ నవీన్ రెడ్డి,సందీప్ రెడ్డి, వేముల రాధ, ఎంపీటీసీ బసెట్టి రాధ గణేష్ కోశాధికారి కొమురయ్య చాట్ల రాజేందర్ ప్రశాంత్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రెండో విడత గొర్రెల పంపిణీకి రూ. 6 వేల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

**కులవృత్తులను మరింతగా ప్రోత్సహిస్తాం**

నాటి సమైక్య పాలనలో ధ్వంసమైన తెలంగాణ కుల వృత్తులను ఒక్కొక్కటిగా తీర్చిదిద్దుతూ, గాడిన పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవిరామంగా కృషి చేస్తోంది అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమౌతూ, తెలంగాణ సబ్బండ కులాల జీవనంలో గుణాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని కేసీఆర్ తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలమైన కులవృత్తులను మరింతగా ప్రోత్సహిస్తామని సీఎం స్పష్టం చేశారు.

## 42 లక్షల పీఎం కిసాన్ రైతులకు కేంద్రం భారీ షాక్!

(మొదటి పేజీ తరువాయి)

డేటాబేస్ ఆధారంగా అధికారులు లబ్ధిదారుల డేటాను నిరంతరం చెక్ చేస్తారు. అయితే, వెరిఫికేషన్ ప్రక్రియ సమయంలో ఈ పథకం ప్రయోజనం కొంతమంది ఆదాయపు పన్ను చెల్లిస్తున్న రైతులతో సహా కొంతమంది అనర్హులైన లబ్ధిదారులకు నగదు బదిలీ చేసినట్లు కనుగొన్నట్లు" తోమర్ పార్లమెంటుకు తెలిపారు.పీఎం కిసాన్ నిధులు దుర్వినియోగం కాకుండా చూడటానికి ప్రభుత్వం కొన్ని ప్రత్యేక చర్యలు తీసుకుందని "నిజమైన రైతులకు ప్రయోజనం చేకూర్చడానికి" ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చాలా రాష్ట్రాలు అనర్హులైన రైతుల నుంచి డబ్బులను రికవరీ చేయడానికి నోటీసులు పంపాయి. పీఎం-కిసాన్ లబ్ధిదారుల భౌతిక ధృవీకరణ కోసం ప్రామాణిక కార్యాచరణ మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసినట్లు తోమర్ పేర్కొన్నారు.

## మానుకోట గడ్డమీద బిజెపి జెండా ఎగర వేస్తాం: హుస్సేన్ నాయక్



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం గ్రామ గ్రామాన బీజేపీ జెండా ఎగర వేయాలనే సంకల్పంతో గ్రామ శాఖలు గ్రామ పార్టీ అధ్యక్షులు మహేష్ అధ్యక్షతన కొత్తపల్లి గ్రామంలో ముఖ్య అతిథులుఅయిన తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ గారి చేతుల మీదుగా బిజెపి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది , ఈ కార్యక్రమంలో హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండా మానుకోటలో ఎగరవేయడం ఖాయం అన్నారు, గుండాలు కబ్జాదారులు అయినటువంటి టిఆర్ఎస్ పార్టీ నాయకులను చూస్తున్న ప్రజలే ఓడ కొట్టడం ఖాయమన్నారు కార్యక్రమం అనంతరం బిజెపి గిరిజన రాష్ట్ర మోర్చా అధ్యక్షులు పార్టీ కార్యకర్త అనారోగ్యంతో ఉండడం తో పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కార్ పోతుల చంద్రమౌళి ఎంపిటిసి మదన్లాల్ కిసాన్ మోర్చా నాయకులు వీరన్న ఎడ్ల మహేష్ జిలకర యాకన్న వాసు మహేష్ ప్రవీణ్, గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు

## రేపు రాబోయేది బిజెపి పాలనే



ఇబ్రహీంపట్నం, జులై 20 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు దండే శ్రీశైలం యాదవ్ గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సెన్సార్ బోర్డ్ మెంబర్ కాసుల ఆనంతయ్య గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సెన్సార్ బోర్డ్ మెంబర్ కాసుల ఆనంతయ్య మాట్లాడుతూ మండల పరిధిలోని సాగు, తాగు నీటి సమస్యల గురించి, కేంద్ర ప్రభుత్వం/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి జరగవలసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రస్తుత స్థితి గురించి, ప్రభుత్వంపై పెట్టుకున్న ప్రజల అంచనాలను గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడాలని,దీనికి అవసరమైన పూర్తి భరోసా జిల్లా పార్టీ నుండి ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు రాబోయే కాలంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ కోత్త అశోక్ గౌడ్ . రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోరెడ్డి నరసింహా రెడ్డి . సెన్సార్ బోర్డు మెంబర్ బోసుపల్లి ప్రతాప్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ నాయిని సత్యనారాయణ , కిసాన్ మోర్చ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జక్క రవిందర్ రెడ్డి , ఒబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిట్టు శ్రీశైలం మండల ప్రధాన కార్యదర్శులు రావుల మల్లేష్ , వేణుగోపాల్ రెడ్డి,, జిల్లా నాయకులు స్వామి గౌడ్, నిట్టు బాల్ రాజ్ , మేకల సత్యనారాయణ, తవుటి నర్సింహ్మా, ఉప సర్పంచ్ అల్వాల్ రెడ్డి, మహిళ మోర్చ అధ్యక్షురాలు కంబలాపల్లి శ్వేత, మరియు మండల పదాధికారులు పోలింగ్ బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ వేళ ప్రతి ఒక్కరు కరోనా నిబంధనలు పాటించాలి



బోనకల్లు జులై 20, ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండలంలోని ముస్లిం సోదరులకు స్థానిక పోలీస్ స్టేషన్ నందు మంగళవారం జరిగిన సమావేశంలో ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ బక్రీదు పండగ సందర్భంగా ప్రార్థనలు జరుపుకొను ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరూ తప్పకుండా కోవిడ్ (కరోనా) నిబంధనలు పాటించాలని , తప్పనిసరిగా మాస్క్ ధరించాలని సోషల్ డిస్టెన్స్ ను పాటిస్తూ ప్రార్థనలో పాల్గొనాలని , మస్జిద్ యందు అందరికీ అందుబాటులో శానిటైజర్ ఉండేవిధంగా ఏర్పాటు చేయాలని మరియు ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతున్న లేక జలుబు దగ్గు వంటి లక్షణాలు ఉన్నా దయ చేసి వారు ఇళ్లలోనే ప్రార్థనలు జరుపుకావాల్సిందిగా మనవి చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు మరియు పోలీస్ సిబ్బంది ఇది పాల్గొన్నారు.

## తెరాస పార్టీ పటిష్టకు కృషి చేయాలి - ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, జూలై 20 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త గుడాల రాజేష్ గౌడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డా: సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని రాజేష్ గౌడ్ కు సూచించారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై తెరాసలో చేరనని పేర్కొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంతసురేష్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు తదితరులను రాజేష్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సమస్యలపై ప్రతి కార్యకర్త పోరాటం చెయ్యాలి



మధిర జులై 20, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణాలో రానున్నది బిజెపి ప్రభుత్వమే. రాష్ట్రం కౌన్సిల్ సభ్యులు చిలివేరు సాంబశివరావుఈ రోజు మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలంలో బిజెపి మండల కార్యవర్గం సమావేశం మండల అధ్యక్షులు ముక్కపాటి శ్రీనివాసరావు అధ్యక్షణ ఎర్రుపాలెం లో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధిది బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలివేరు సాంబశివరావు గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో రాక్షస పాలనా కొనసాగుతున్నది అని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు దళితుకు 3ఎకరాలు ఇస్తానని వోానం చేశారని, రైతుల రుణమాపిలో జ్యాప్యం జరుగుతుంది. విద్యావిధానం లో సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వలన విద్యార్థులు నష్టపోతున్నారు. నిరుద్యోగులను మోసం చేస్తున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు గోరి కడతారన్నారుదేశం లో ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాలు ప్రజలు విశ్వాసిస్తున్నారని, దేశం లో 10కోట్లమందికి ఉచితంగా మహిళలకు గ్యాస్ పంపిణి జరిగింది. బిజెపి ప్రభుత్వం రైతులకు ఫర్టిలైజర్స్ రాయితీ లభించింది. రైతులకు ఫసల్ భీమ అమలు చేసిందని, తెలంగాణలో బిజెపి బలపడుతుంది. రానున్న రోజులలో తెలంగాణ లో బిజెపి అధికారం ఖాయం అని వారన్నారు. గ్రామస్థాయి నుండి ప్రతి కార్యకర్త ప్రజా సమస్యపై పోరాటం చెయ్యాలని, ప్రతి గ్రామంలో కమిటీలు వేసి పార్టీ నిర్మాణానికి కార్యకర్తలందరు కృషి చెయ్యాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోకిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూతక్కి నరసింహారావు, సినియర్ నాయకులు పింగళి శ్రీనివాసరావు జిల్లా కిసాన్ మోర్చా సభ్యులు పుప్పాల చంద్రమౌళి, దళితమోర్చ జిల్లా అధికార ప్రతినిధి దేవరకొండ కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మార్సకట్ల స్వర్ణకర్, మధిర పట్టణ అధ్యక్షులు పావట్ల రవేష్, ఎర్రుపాలెం మండల నాయకులు బీసీ అధ్యక్షులు నరసింహారావు, ఐటీ సెల్ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు మినవోలు గ్రామాకేమిటి సభ్యులు పురం గోపాల్ రావు మండల ఉపాధ్యక్షులు బొక్క రమేష్ సీనియర్ నాయకులు ధనిశెట్టి వెంకటేశ్వరావు, హేమ కొండా, ధర్మ, ఓబీసీ నాయకులు రాము గౌడ్, యువమోర్చ నాయకులు సాయి,వేల్పుల రవి తదితరులు పాల్గొన్నారు.

# భూములు, లే-అవుట్ల అభివృద్ధి కార్యక్రమాలు ప్రణాళికబద్ధంగా చేపట్టాలి

**పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి అరవిందుమార్**



మంచిర్యాల బ్యూరో, జూలై 20, ప్రజాపాలన :ప్రతి జిల్లాలో భూములు, లే-అవుట్ల అభివృద్ధి కార్యక్రమాలు ప్రణాళికబద్ధంగా చేపట్టడంతో పాటు అక్రమ లే అవుట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి పురపాలక పరిపాలన సంచాలకులు సత్యనారాయణతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో లే-అవుట్ ఆడిట్, తెలంగాణకు హరితహారం, ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్రమ లే-అవుట్లపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని కోరారు., జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలలో నూతన మున్సిపల్ చట్టం-2019 వచ్చిన తరువాత ప్రారంభించిన లే-అవుట్ వివరాలు, ప్రతి మున్సిపాలిటీకి 2 కిలోమీటర్ల రేడియస్ పరిధిలో ఉన్న లే-అవుట్ల వివరాలు సేకరించాలని పేర్కొన్నారు. , రాష్ట్ర వ్యాప్తంగా లే-అవుట్ ఆడిట్ జరుపాలని అధికారులను ఆదేశించారు. లే-అవుట్ పరిధిలో 10 శాతం స్థలం తప్పనిసరిగా ఓపెన్ ల్యాండ్ స్పేస్ ఉంచాలని, నిబంధనల మేరకు లే-అవుట్లలో 10 శాతం ఓపెన్ స్థలం స్థానిక సంస్థల పేరు మీద రిజిస్టర్ కాకపోతే సదరు లే-అవుట్ దారులకు జరిమానా విధించాలని కోరారు. లే-అవుట్ అనుమతులు జిల్లా స్థాయిలో ఉండే కమిటి మాత్రమే జారీ చేస్తుందని, ప్రభుత్వ అనుమతులు లేని ఉన్న లే అవుట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా కేంద్రాల్లో పూర్తి కావస్తున్న నూతన సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో పెద్ద సంఖ్యలో మొక్కలు పెంచాలని తెలిపారు. ముఖ్యమంత్రి క్షేత్రస్థాయి పర్యటన సమయంలో మొక్కల పెంపకం సక్రమంగా లేని పక్షంలో సంబంధిత అధికారులను విధుల నుండి తొలగించుటకు సైతం అవకాశం ఉందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ తమ పరిధిలో ఉన్న ప్రతి ఆస్తి వివరాలు నమోదు చేయడంతో పాటు భూములు, భవనాలు, వాహనాలు, కార్యాలయ సామాగ్రి వంటి అన్ని వివరాలతో కూడిన నివేదిక తయారు చేయాలని కోరారు. అత్యంత పారదర్శకంగా భవన అనుమతులు అందించేందుకు ప్రభుత్వం టి-బిపాస్ ప్రవేశపెట్టిందని, విధి నిర్వహణలో అలసత్వం, అవినీతికి పాల్పడే అధికారులను సేవల నుండి తొలగించడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. నిరంతరం నిర్మాణలను పర్యవేక్షించడం ద్వారా భవన నిర్మాణాలలో జరుగుతున్న అవకతవకలను నివారించవచ్చని తెలిపారు. భవిష్యత్తులో ల్యాండ్ పూలింగ్ విధానం అత్యంత ప్రాముఖ్యత పొందుతుందని, ఈ విధానం ద్వారా మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ అంశంపై త్వరలో జిల్లా స్థాయిలో అధికారులకు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి, జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట గడ్డమీద బిజెపి జెండా ఎగర వేస్తాం: హుస్సేన్ నాయక్



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం, జులై 20, ప్రజాపాలన ప్రతినిధి: గ్రామ గ్రామాన బీజేపీ జెండా ఎగర వేయాలనే సంకల్పంతో గ్రామ శాఖలు గ్రామ పార్టీ అధ్యక్షులు మహేష్ అధ్యక్షతన కొత్తపల్లి గ్రామంలో ముఖ్య అతిథులుఅయిన తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ గారి చేతుల మీదుగా బిజెపి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది , ఈ కార్యక్రమంలో హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండా మానుకోటలో ఎగరవేయడం ఖాయం అన్నారు, గుండాలు కబ్జాదారులు అయినటువంటి టిఆర్ఎస్ పార్టీ నాయకులను చూస్తున్న ప్రజలే ఓడ కొట్టడం ఖాయమన్నారు కార్యక్రమం అనంతరం బిజెపి గిరిజన రాష్ట్ర మోర్చా అధ్యక్షులు పార్టీ కార్యకర్త అనారోగ్యంతో ఉండడం తో పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కార్ పోతుల చంద్రమౌళి ఎంపిటిసి మదన్లాల్ కిసాన్ మోర్చా నాయకులు వీరన్న ఎడ్ల మహేష్ జిలకర యాకన్న వాసు మహేష్ ప్రవీణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎస్సై కి పుష్ప గుచ్ఛం - మర్యాద పూర్వకంగా కలిసిన మండల నాయకులు



ఇబ్రహింపట్నం, జూలై 20 (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని పోలీస్ స్టేషన్ కొత్తగా వచ్చిన ఎస్.ఐ నిషారెడ్డి భాధ్యతలు మంగళవారం స్వీకరించగా ఇబ్రహింపట్నం మండల నాయకులు, లయన్స్ క్లబ్ వారు ఎస్ ఐనీ కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్ నేమురి సత్యనారాయణ,ప్రదాన కార్యదర్శి జెడీ సుమన్, వైస్ చైర్మన్ ఎలేటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# మల్లాది హనుమంతరావు అధ్యక్షతన టిడిపి ముఖ్య నాయకుల సమావేశం



మధిర ప్రజా పాలన ప్రతినిధి 20వ తేదీ మున్సిపాలిటీతెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా సీనియర్ తెలుగుదేశం దళిత నాయకులు శ్రీ బక్కని నరసింహులు ఎంపిక అయి నియమింపబడిన సందర్భంలో నేడు మధిర నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మధిర టౌన్ మున్సిపాలిటీ తెలుగుదేశం అధ్యక్షులు శ్రీ మల్లాది హనుమంతరావు గారి అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగినది తెలుగుదేశం రాష్ట్రపార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు రాష్ట్ర అధ్యక్షులుగా బక్కని నరసింహులు గారి నియమకపట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు వారికి అభినందనలు తెలియజేశారు వారిని అధ్యక్షులు ఎంపిక చేసి నియమించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు గారికి కృతజ్ఞతలు తెలియ చేశారు కేక్ ను కట్ చేసి స్వీట్లు పంచుకొని అందరికీ పంచి సంబరాలు చేసుకున్నారు.రాబోయే 2024 అసెంబ్లీ ఎన్నికలలో జాతీయ రాష్ట్ర ఇరువురి అధ్యక్షుల మద్దతు సహకారంతో తెలుగుదేశం రాజకీయ చరిత్ర గల గట్టి ఎస్సి అభ్యర్థిని నిలబెట్టుకొని గెలిపించుకొని తెలుగుదేశం జెండాను మధిర నియోజకవర్గంలో ఎగుర వేయాలని ప్రతిజ్ఞ చేశారు తెలంగాణలో తెలుగుదేశం టిఆర్ఎస్ తెలుగుదేశం కాంగ్రెస్ అనేవి లేవని ఉన్నదల్లా చంద్రబాబు నాయుడు గారి బక్కని నరసింహులు గార్ల వంటి నిస్వార్థ నాయకుల నేతృత్వంలో ఉన్నదే అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ అని రామనాథం ఉద్ఘాటించారు సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ,జిల్లా ,మండల అనుబంధ సంఘాల ఇతర తెలుగుదేశం ముఖ్య నాయకులు సర్వశ్రీ చేకూరి శేఖర బాబు మై నీడు జగన్మోహన్ రావు ,మార్నీడు పుల్లరావు వంగాల రామకోటి వీరమాచినేని శ్రీనివాస రావు మాదాల నరసింహారావు పగిడిపల్లి కాశిరావు వేల్పులకొండ జయమ్మ నాగసులోచన రమేష్ వంకాయల పాటి వెంకట నాగేశ్వరరావు గూడెల్లి నాగేశ్వరరావు మేడేపల్లి రాణి మన్నెపల్లి రత్నకుమారి కొనేరురాణి పోతినేని వరమ్మ అరుణ విజయలక్ష్మి గద్దల ప్రకాశరావు ఎడవల్లి నాగభూషణం శ్రీధర్ సుందరరావు చటారి మునిలి ప్రసాద్ గట్టిగుండె జయరాజు దారుమళ్ల ఇందిర పుట్టా భాస్కరరావు హరీష్ విజయ్ తదితరులు

# బెల్లంపల్లి ఏరియా ను కాపాడుకుంటాం

## బెల్లంపల్లి ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు మల్రాజ్ శ్రీనివాస రావు



బెల్లంపల్లి జూలై 20 ప్రజా పాలన ప్రతినిధి: సింగరేణిలో ఎంతో చరిత్ర కలిగిన బెల్లంపల్లి ఏరియాను కాపాడుకుంటామని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మలరాజ్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం నాడు బెల్లంపల్లి ఏరియాలోని బి పి ఎ ఓ సి 2 ఎక్స్టెన్షన్ అబ్బాపూర్ ఓపెన్ కాస్ట్ లో ఏర్పాటు చేసిన ద్వారా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో సుమారు పదివేల మంది కార్మికుల తోని బెల్లంపల్లి ఏరియా సింగరేణి లో ఉత్పత్తి లో కీలక పాత్ర వహించిందని, ఇప్పుడు డోర్లి1, డోర్లి 2 ,గోలేటి 1 భూగర్భ గని మూతపడడం వలన కార్మికుల సంఖ్య క్రమక్రమంగా తగ్గి ఈ రోజు సుమారు పదకొండు వందల మంది మాత్రమే పనిచేస్తున్నారని, అందుకే ఇప్పుడు నడుస్తున్న ఖైరిగుడా ఓపెన్ కాస్ట్ తో పాటు అబ్బాపూర్ ఓపెన్ కాస్ట్ అనుబంధంగా గోలేటి ఓపెన్ కాస్ట్ అనుమతులు తొందరగా తెప్పించడానికి సింగరేణి యాజమాన్యం ప్రయత్నం చేస్తోందన్నారు.మరిన్ని గనులను తెప్పించడానికి ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ కోవా లక్ష్మి,మరియు శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య ఆత్రం సక్కులు ఎప్పటికప్పుడు మాట్లాడుతూ కృషి చేస్తున్నారని, దీనితోపాటు గతంలో మూతపడిన ఓపెన్ కాస్ట్ మహావీర్ ఖని 3 భూగర్భ గని కూడా తిరిగి ఓపెన్ కాస్ట్ గా ప్రారంభించడానికి తగిన ఫారెస్ట్ భూసేకరణ ఇతర అనుమతుల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పుడు నడుస్తున్నా అబ్బాపూర్ ఓపెన్కాస్టు లో మిగిలి ఉన్న సుమారు 60 వేల టన్నుల బొగ్గు నిల్వలు తీసే వరకు గనిని యధావిధిగా కొనసాగించడానికి కృషి చేస్తున్నా మన్నారు. జులై ఒకటి 2021 నుండి బొగ్గుగని కార్మికుల కు 11వ వేతన కాలపరిమితి ప్రారంభమైనందున జాతీయ సంఘాలు కోల్ ఇండియా తో చర్చించి వీలైనంత తొందరగా మెరుగైన ఒప్పందం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.జాతీయ సంఘాలు వేతన ఒప్పందం కోసం చేసే పోరాటం లో సింగరేణి లో టిబిజికె ఎస్ మద్దతు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సంగం ప్రకాశరావు, సెంట్రల్ కమిటీ సభ్యులు అబ్బ శ్రీనివాసరెడ్డి,ఏరియా నాయకులు మిట్టపల్లి కుమార్, జి ఎం కమిటీ సభ్యులు మారిన వెంకటేశ్వర్లు, గజెల్లి చంద్రశేఖర్, మంతు సమ్మయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ సజ్జనపు శ్రీనివాస్ గారు ఫిట్ కార్యదర్శి అన్నం లస్మయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు వెంకార్తి మలేష్, శ్రీకాంత్, సేఫ్టీ కమిటీ మరియు మైన్స్ కమిటీసభ్యులు మరియు ముఖ్య నాయకులు వర్క్ షాప్ పిట్ కార్యదర్శి రాజేశం, స్టోర్ పిట్ కార్యదర్శి రమేష్, ఓరం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యోగ నియామకాల్లో ఈబీసీ యువతకు వయోపరిమితి సడలింపులు ఇవ్వాలి

మేడిపల్లి, జూలై20 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం చేపట్టబోయే ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు ఏవిధంగా ఐదేళ్లు వయోపరిమితి సడలింపులు ఇస్తున్నారో అదేవిధంగా ఈబీసీ యువతకు కూడా ఐదేళ్లు పాటు ఉద్యోగ నియామకాల్లో వయోపరిమితిని సడలింపులు ఇవ్వాలని ఈబీసీ సెంట్రల్ కమిటీ చైర్పర్సన్ సిహెచ్ లతారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉప్పల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈబీసీ సెంట్రల్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా ఉద్యోగ నియామకాలు లేక యువత తీవ్ర నిరాశకు గురవుతున్నారనీ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ఈబీసీ యువతీ,యువకులకు వయోపరిమితి సడలింపులతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన 10 శాతం రిజర్వేషన్ లను అమలు చేసి ఈబీసీ యువతకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఈబీసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి అరుణాదేవి, సెంటర్ కమిటీ ఉపాధ్యక్షులు జహంగీర్ బీ, సురేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి పద్మా రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు మమతా రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ జిల్లా నూతన కమిటీ ఎన్నిక:అధ్యక్షుడిగా బొర్కుటే శ్యాం రావు



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 19(ప్రజాపాలన): డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా బొర్కుటే శ్యాం రావు ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఆదివారం జరిగిన ద్వితీయ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు విప్లవ్ కుమార్ జిల్లా నూతన కమిటీలో 23 మందిని ఎంపిక చేశారు.(జిల్లా ఉపాధ్యక్షులుగా) దుర్గం పవన్, నిఖిల్, కళ్యాణ్, మాలాశ్రీ, సతీష్ లను ఎన్నుకో గా (జిల్లా కార్యదర్శి గా) గోడిసెల కార్తీక్ ను ఎన్నుకున్నారు.(సహాయ కార్యదర్శి గా) దుర్గం రాజ్ కుమార్, భీమ్ రావు, శివ, అయాజ్,( కమిటీ సభ్యులుగా) ఇందూర్, రామ్ చందర్, సంతోష్, శ్రీకాంత్, తిరుపతి, శేఖర్, విశ్వం, టీకానంద్‌లను డివైఎఫ్ఐ జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది అన్నారు.

## పద్మారావు చేతుల మీదుగా అవార్డు అందుకున్న కెవి. రమేష్




ఇబ్రహింపట్నంజులై 20, ప్రజాపాలన ప్రతినిధి:లయన్స్ క్లబ్ వైభవ్ డిస్ట్రిక్ట్ 320సి అవార్డ్స్ సెర్మనీ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ నుండి లయన్ కె .వి. రమేష్ రాజును ఎంపిక చేశారు. వారు చేసిన సేవలకు గాను చీఫ్ గెస్ట్ మరియు డిస్ట్రిక్ట్ గవర్నర్ పీఎంజేఫ్ లయన్ ఆవుల గోపాలరావు ఎఫ్ డి ఐ చేతుల మీదుగా అంతర్జాతీయ అభినందన సర్టిఫికెట్ మరియు అవార్డు ను అందుకున్నారు.

## సమాధులను సైతం కబ్జా చేస్తున్నారు.



బెల్లంపల్లి జూలై 20 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణంలో ప్రభుత్వ మరియు సింగరేణి భూములను ఎవరి ఇష్టానుసారం వాళ్ళు కబ్జాలు చేస్తూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్న ఇలాంటి తరుణంలో అధికార పార్టీ మాజీ కౌన్సిలర్ ఒకాయన ఖాళీ స్థలాలే కాదు సమాధులను కూడా కబ్జా చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ మూడవ వార్డు మాజీకౌన్సిలర్ పత్తిపాక రాజ్ కుమార్ అదే వార్డులో మెయిన్ రోడ్ లో ఉన్న ఒడ్నాల రాజేశం మరియు కోలిపాక శ్రీనివాసుల కుటుంబ సభ్యులు సమాధులు ఉన్నాయని సమాధుల ప్రక్కన ఖాళీగాస్థలం ఉండగా రూమ్ నిర్మించి అక్రమంగా మునిసిపల్ నెంబర్ కూడ తీసుకోని సమాధుల స్థలం ఆక్రమించుకున్నాడని వారు ఆరోపించారు.ఈ విషయమై మున్సిపల్ అధికారులకు రెవెన్యూ అధికారులు ఎన్నిసార్లు చివరకు ముఖ్యమంత్రి కి కూడా ఫిర్యాదు చేసినా అధికార పార్టీ కౌన్సిలర్ అయినందున ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు వాపోయారు.గత 30 సంవత్సరాలుగా మా తాతల తండ్రుల సమాధులు కూడా ఆ ప్రాంతంలోనే ఉన్నాయని వాటిని తొలగిస్తూ స్థలాలను కబ్జా చేస్తూ మా %శ్రీ%మనోభావాలను దెబ్బతీస్తున్నారని వారన్నారు, ఇప్పటికైనా ఆ స్థలంలో అక్రమంగా వెలసిన రూములను తొలగించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, ఆ స్థలం సమాధులకు ఉంచాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కేంద్ర మంత్రివర్గంలో చోటు కల్పించడం హర్షణీయం



అమీర్ పేట్ జోన్(ప్రజాపాలన ప్రతినిధి) : వీరశైవ లింగాయత్ సామాజిక వర్గానికి చెందిన భగవంత్ కూబా కు కేంద్ర మంత్రివర్గంలో చోటు కల్పించడం హర్షణీయమని తెలంగాణ వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ పేర్కొంది. మంగళవారం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఫెడరేషన్ యువజన అధ్యక్షుడు ఆలూరే ఈశ్వర ప్రసాద్ మాట్లాడుతూ... కర్ణాటక రాష్ట్రం బీదర్ పార్లమెంట్ సభ్యులు భగవంత్ కు కెమికల్, ఫర్టిలైజర్స్ మంత్రిగా అవకాశం కల్పించినందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటక రాష్ట్ర ముఖ్య మంత్రి వీరశైవ లింగాయత్ ల ఆశాజ్యోతి యడ్యూరప్ప పదవి నుంచి తొలగించి వేరే వారికి అప్పజెప్పాలని చూస్తున్నారని అలా కాకుండా ఇంకా రెండు సంవత్సరాలు ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగించాలని ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుండప్ప, సతీష్ కుమార్, ప్రదీప్, రాజ్ కుమార్ , బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దుకూరి రాంబాబుపై పీ డీ యాక్ట్ నమోదు




బెల్లంపల్లి జూలై 20 ప్రజా పాలన ప్రతినిధి:నకిలీ విత్తనాలను అక్రమంగా సరఫరా చేస్తూ రైతులను మోసం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ కి చెందిన మద్దుకూరి రాంబాబు పై పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబురావు తెలిపారు.మంగళవారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూమంచిర్యాల జిల్లా తాండూర్ సర్కిల్ పరిధి కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తెలంగాణ రాష్ట్రంలోకి అనుమతి లేని నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తూ అమాయక రైతులను మోసమ్ చేస్తున్న మద్దుకూరి రాంబాబుపై పోలీస్ కమిషనర్ సత్యనారాయణ ఆదేశానుసారం పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు కమిషనర్ జారీ చేసిన పీ.డీ యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులను నిందితునికి అందజేసి అనంతరం చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించినట్లు ఆయన తెలిపారునకిలీ విత్తనాలు సరఫరా చేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.పీడీ యాక్ట్ అమలుకు కృషి చేసిన బెల్లంపల్లి ఏసీపీ రహెమాన్ , తాండూర్ సీఐ బాబు రావు , ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి లను సీపీ అభినందించారు.

## పారిశుద్ధ్య సిబ్బందికి బ్లాంకెట్లు రైన్ కోట్స్ పంపిణీ



మేడిపల్లి, జూలై20 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మిక సిబ్బందికి స్థానిక కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి బ్లాంకెట్లు, రైన్ కోట్స్, ఎల్ ఇడి బల్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజేశ్వరి అంజిరెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివనీ కొనియాడారు. పారిశుద్ధ్య సిబ్బంది బాగోగులు ఎల్లవేళలా చూసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ ఆఫీసర్ వాజీద్ మరియు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు స్వప్న, పోచమ్మ, విజయమ్మ, శారద ,ప్రభాకర్, శ్రీనివాస్, షరీఫ్ పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన విశ్వ బ్రహ్మం సంఘం నాయకులు



జన్నారం జులై 20 ప్రజా పాలన ప్రతినిధి :మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మంగళవారం ఆదిలాబాద్ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు, ఈ సందర్భంగా మాజీ ఎంపీ రాథోడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిజెపిలో పలువురు చేరుతున్నారని అన్నారు, మండలంలోని ప్రతి గ్రామంలో బిజెపి నీ బలోపేతం చేయాలని రాబోవు ఎన్నికలలో బిజెపి ప్రభుత్వమే ఏర్పడబోతోందని చెప్పారు, బీజేపీలో చేరిన వారిలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీరాముల గంగాధర్ మందపల్లి సుమన్ వెంకటేష్ తదితరులు ఉన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గోలి చందు ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ బీజేవైఎం మండల అధ్యక్షులు ప్రవీణ్ మల్యాల మహేష్ వీరాచారి తదితరులు పాల్గొన్నారు,

## ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో కాలుష్య నియంత్రణ అధికారుల పై మండిపడ్డ నాయకులు



జిన్నారం, జులై 20, ప్రజాపాలన ప్రతినిధి:జిన్నారం మండల ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ రవీందర్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిన్నారం మండలంలోని గడ్డపోతారం కాజిపల్లి బొల్లారం పారిశ్రామిక ప్రాంతం కావడంతో కాలుష్యానికి సంబంధిత పలు సమస్యలను జిన్నారం ఎంపిటిసి వెంకటేశం గౌడ్ లేవనెత్తారు కాలుష్యానికి సంబంధించి ఎన్నోసార్లు వాయు కాలుష్యం, రసాయనిక వ్యర్థజలాలపై అధికారులకు ఫిర్యాదు చేసిన ఆ ఫిర్యాదులు నామ మాత్రానికే పనిచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాలుష్య నియంత్రణ అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వహించి ఉంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే పరిశ్రమలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని కాలుష్య నియంత్రణ అధికారి భాగ్యలక్ష్మి ని నిలదీశారు. అనంతరం విద్యుత్ అధికారుల తీరు మారకపోవడం గల కారణాలు ఏమిటి అని అధికారులను నిలదీశారు. జిన్నారం మండల కేంద్రంలో ని ఎస్సీ కాలనీ ఇండ్ల పై నుండి వెళ్లిన హై టెన్షన్ కరెంట్ వైర్లను ఎందుకు తొలగించలేదని వివరణ కోరగా స్పందించిన అధికారులు తమకు వచ్చిన ఫిర్యాదులను పై అధికారులకు ప్రతిపాదనలు పంపించామని జిన్నారం ఎ ఈ కిషన్ వివరణ ఇచ్చారు. ఇంకా పలు సమస్యలపై అధికారుల పని తీరుకు స్థానిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి రసాభస లేకుండా సమస్యల పరిష్కారంపై సభ కొనసాగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్,తహసీల్దార్ దశరథ్,ఎంపిడిఓ సుమతి,ఎంపిఓ రాజకుమార్,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్మిషన్లకు ఒరిజినల్ టిసీలు తప్పనిసరి:డిఐఈఓ శ్రీధర్ సుమన్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 20(ప్రజాపాలన) : జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఒరిజినల్ టిసీలు సమర్పించాలని, ఇంటర్ అడ్మిషన్ల పెంపుకు కృషి చేస్తానని జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ సుమన్ అన్నారు. మంగళవారం డిఐఈఓ కార్యాలయంలో ప్రధానాచార్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 405 జూనియర్ కళాశాలలో లక్ష అడ్మిషన్లు చేరుకోవడానికి కృషి చేయాలన్నారు. జూనియర్ కళాశాలలో గత సంవత్సరం 2957 మంది విద్యార్థులు ప్రవేశం పొందాలని, ఈ విద్యాసంవత్సరంలో 3000 కు పైగా అడ్మిషన్ల పెంపుకు కృషి చేయాలన్నారు. అడ్మిషన్లు పొందిన విద్యార్థుల బీసీల ఆధారంగా వివరాలను నమోదు చేస్తూ, ఫోటో, సంతకం, తదితర వివరాలను అప్లోడ్ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ ల వివరాలను ఎప్పటికి కప్పుడు పంపించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని 11 జూనియర్ కళాశాలకు చెందిన ప్రధానాచార్యులు పాల్గొన్నారు.

## హరితహారం పై అవగాహన



తేదీ జులై 20. ప్రజాపాలన ప్రతినిధి :ఈరోజు ఆగపల్లి ఫారెస్ట్ నర్సరీ తే24.07.2021 రోజున హరితహారం లో భాగంగా చేపట బడుతున్న లక్ష మొక్కలు నాటే కార్యక్రమం ఉన్నందున స్థల పరిశీలన నిమిత్తం నియోజకవర్గ ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, ఏపీఎం , ఏ పీ ఓ లు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం ఎంపీడీవో హెచ్ మహేష్ బాబు, సిహెచ్ శ్రీనివాస్ మంచాల్ ఎంపీడీవో, మమతా బాయ్ యాచారం ఎంపీడీవో, శ్రీనివాస్ రెడ్డి, ఫారెస్ట్ నర్సరీ సిబ్బంది, ఏపీవో లలిత, వీరాంజనేయులు, లింగయ్య, ఏ పీ ఎం రవీందర్, శోభ, చంద్రిక, సీసీ, ఎం పీ ఓ మధుసూదనా చారి, సురేష్ రెడ్డి, శ్రీలత పాల్గొన్నారు

## ఎన్నికల జిమ్మిక్కులను మానుకోవాలి



జన్నారం జులై 20 ప్రజా పాలన ప్రతినిధి :ఎన్నికల జిమ్మిక్కులను మానుకొని విద్యార్థులకు ఇచ్చే ఫీజు బకాయిలను సక్రమంగా చెల్లించాలని ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నీరటి రాంప్రసాద్ పేర్కొన్నారు, మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల జిమ్మిక్కు లలో భాగంగానే దళిత బంద్ పేరుతో దళితులను మరోమారు మోసం చేయడానికే ముఖ్యమంత్రి కేసీఆర్ నాటకం ఆడుతున్నారన్నారు, ఫీజు చెల్లించ లేక పోవడంతో నే వనపర్తి జిల్లాలో లావణ్య అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని, లావణ్య ది ముమ్మాటికి ప్రభుత్వ హత్య అన్నారు. లావణ్య కుటుంబానికి న్యాయం చేయాలని లేని పక్షాన తీవ్ర ఘటనలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు,,

## స్వచ్ఛమైన గాలి కోసం మొక్కలు నాటాలి: కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, జూలై20 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పేర్కొన్నారు. 7వ విడత హరితహరం కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అధ్వర్యంలో డివిజన్లోని సాయినగర్ కాలనీ, క్రాంతి కాలనీ, విహారిక కాలనీలలో ఇంటింటికి 6 మొక్కలు పంపిణీ చేశారు. నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బోటుమంచి సునీల్, ప్రధాన కార్యదర్శి జెట్ట చంద్రశేఖర్ మరియు కాలనీ వాసులు, డివిజన్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



జగిత్యాల, జులై 20 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పట్టణానికి చెందిన 300 మంది విశ్వబ్రాహ్మణ నిరుపేదలకు సహకార వెల్ఫేర్ అసోసియేషన్ నుండి మారుపాక రాజేందర్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులను ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు టివి సత్యం పట్టణ విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు సంకోజి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల, జులై 20 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణం మరియు అర్బన్ మండలానికి చెందిన 79 మంది ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 79 లక్షల 9 వేల రూపాయల విలువగల చెక్కులను పట్టణంలోని గీతా భవన్ లో ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా: చంద్రశేఖర్ గౌడ్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్ జిల్లా యూత్ అధ్యక్షుడు దావ సురేష్ కౌన్సిలర్లు పిట్ట ధర్మరాజు రాజేష్ అనిల్ అల్లే గంగసాగర్ రాము రాజుకుమార్ గుగ్గిల హరీష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జులై 24 న ముక్కోటి వృక్షార్చనే లక్ష్యం...



జగిత్యాల, జులై 20 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐటి మరియు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ పిలుపు మేరకు పోస్టర్ ను ఆవిష్కరించారు. జులై 24న శనివారం రోజున ఉదయం 10 గంటలకు ముక్కోటి వృక్షార్చనే లక్ష్యం కార్యక్రమంలో భాగంగా ఒకే రోజు ఒక గంటలో మూడు కోట్ల మొక్కలు నాటాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు గట్టు సతీష్ జగదీశ్ తెరాస నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు



మేడిపల్లి, జూలై20 (ప్రజాపాలన ప్రతినిధి) :ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బూడిద బిక్షమయ్య జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బీసీ నాయకులు గాజుల శ్రీనివాస్, బూడిద రాజు గౌడ్, రాజు గౌడ్, మండల నాయకులు బిక్షమయ్యను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మీడియా గొంతు నొక్కివేత అంటూ గాంధీ భవన్ వద్ద నిరసన తెలిపిన తెలంగాణ మహిళా కాంగ్రెస్



హైదరాబాద్ 19 జులై ప్రజాపాలన: గాంధీ విగ్రహం దగ్గర మీడియా మిత్రులపై దౌర్జన్యానికి పాటుపడారని ఆవేధన వ్యక్తం చేశారు. తెలంగాణ పిసిసి అధ్యక్షులు అయిన రేవంత్ రెడ్డిని వర్షాకాల పార్లమెంట్ సమావేశంలో పాల్గొనకుండా హౌస్ అరెస్ట్ చేశారు. ఈ విధంగా హక్కులను కాలరాస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలన వైఖరిని ఖండిస్తూ తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ నేతలు నల్ల బ్యాడ్జిలు ధరించి గాంధీభవన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతారావు మాట్లాడుతూ తెలంగాణ పిసిసి రేవంత్ రెడ్డిని హౌజ్ అరెస్ట్ చేశారని వారి ఇంటీకి వెళ్లి పరామర్శించడం జరిగినది తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ జిల్లా నుంచి మహిళా నాయకులు కార్యకర్తల మరియు యాదాద్రి- భువనగిరి జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, వరలక్ష్మి, ధనలక్ష్మి, రేణుక, మస్రత్, అఫూజీ, శ్రీమణి, జమున, సీరాజ్, లక్ష్మి, కవిత. మొదలగు వారు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామాల అభివృద్ధ్యే ప్రధాన లక్ష్యం

**- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ 20 జూలై ప్రజాపాలన బ్యూరో : స్థానిక పరిపాలనతోనే గ్రామాభివృద్ధి జరుగుతుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని కొటాల గూడ గ్రామ పంచాయితీ పరిధిలో నిర్మించనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ రాములు నాయక్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఒక ప్రత్యేకమైన హరితహార నర్సరీ, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, వైకుంఠధామం, అండర్ డ్రైనేజీల నిర్మాణాలు చేపడుతుందన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కొత్త కొత్త నిర్మాణాలు చేపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, వార్డు మెంబర్లు, గ్రామస్థులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిఘా నేత్రంలో పట్లూర్ గ్రామం: జిల్లా ఎస్పి ఎం.నారాయణ




వికారాబాద్ 20 జూలై ప్రజాపాలన బ్యూరో : ప్రతి గ్రామాన్ని సురక్షితంగా ఉంచుటకు సీసీ కేర్ కెమెరాలు ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఎం నారాయణ సూచించారు. మంగళవారం వికారాబాద్ నియోజక పరిధిలోని మర్పల్లి మండలానికి చెందిన పట్లూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ ఆధ్వర్యంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయుటకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పరిరక్షణకు సిసి కెమెరాలు అత్యంత నిఘా నేత్రాలుగా పని చేస్తాయని పేర్కొన్నారు. ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులు నిర్వహించే విధుల కంటే ముఖ్యంగా పనులు నిర్వహించుటకు తోడ్పడుతాయని చెప్పారు. గ్రామంలోకి కొత్త వ్యక్తుల ఆచూకిని కనిపెడతాయని వివరించారు. గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిఘా నేత్రాలు విధులు నిర్వహించి పోలీసులకు సహకరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ మాట్లాడుతూ.. గ్రామంలో 26 సిసి కెమెరాల ఏర్పాటుకు 3 లక్షల 50 వేల జిపి నిధులు వెచ్చించామని అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుకు సిఐ ఎస్ఐ ల ప్రోత్సాహం అనిర్వచనీయమని కొనియాడారు. అనంతరం జిల్లా ఎస్పిని సంబంధిత అధికారులను శాలువాలు కప్పి పూలమాలాంకృతం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సంజీవరావు, పోలీసు అధికారులు, ఎంపిడిఓ వెంకట్ రాములు గౌడ్, ఎంపిఓ సోమలింగం, కార్యదర్శి సంతోష, గ్రామ ఎంపిటిసిలు, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేట ఈద్గా వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య పనులు



మెట్ పల్లి, జూలై 20 (ప్రజాపాలన ప్రతినిధి) : ఈనెల 21న బక్రీద్ పండగను పురస్కరించుకొని పట్టణంలోని వెంకట్రావుపేట వద్ద గల ఈద్గ వద్ద సోమవారం మెట్ పల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పరిశోధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గ, మసీదుల్లో పరిశుభ్రం చేశారు. ఈద్గా వద్ద పిచ్చి మొక్కలు తొలగించి చదును చేశారు. మొక్కలకు నీటిని పోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, శానిటేషన్ ఇంచార్జి ముజీబ్, సిబ్బంది ధర్మేంధర్, రమేష్ పాల్గొన్నారు.

## సామాజిక వేత్త రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ ను సన్మానించిన డా జె.ఎన్ వెంకట్



కోరుట్ల,జూలై 20 (ప్రజాపాలన ప్రతినిధి):రక్తదానం పై యువత లో అవగాహన కల్పించి కోరుట్ల పట్టణాన్ని రక్తదాతలకు నిలయంగా కృషి చేస్తూ సమాజ సేవలో ముందుండి తనకంటూ ఒక ప్రతేక గుర్తింపు సంపాదించిన కటుకం గణేష్ పలు సన్మానాలు అవార్డులు అందుకున్న సందర్భంగా కోరుట్ల నియోజక వర్గం బిజెపి ఇంచార్జి డా జె.ఎన్ వెంకట్ కటుకం గణేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా జె.ఎన్ వెంకట్ మాట్లాడుతూ సామజిక వేత్త రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ కోరుట్ల నియోజక వర్గ ప్రజలకు ఆపత్సమయంలో అత్యవసర సందర్భాలలో రక్తదానం చేయడం ప్రాణదానం తో సమానమని డా జె.ఎన్ వెంకట్ అన్నారు ప్రతి యువతలో చైతన్యం నింపిన గొప్ప వ్యక్తి అని సామజిక సేవలో ముందుండేవాడని ఆపద సమయంలో ఆదుకునే ఆపద్బాంధవుడని అందరికి ఆదర్శ ప్రాయుడని యువత లో రక్తదానం పై ఉన్న అపోహలను తొలగించి వారిలో అవగాహన కల్పించి రక్తదానం చేసేందుకు ముందుకు తీసుకువచ్చారని ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించేందుకు ఎన్నో కార్యక్రమాలను చేపడుతూ కటుకం గణేష్ ముందు నిలిచాడని డా.జె.ఎన్ వెంకట్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చేర్మెన్ శీలం వేణు,పట్టణ బి జె పి అధక్షుడు చిరుమల్ల ధనుంజయ్,కౌన్సీలర్లు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## న్యూ గ్యాస్ కనెక్షన్ మేళా



బొల్లారం, జులై 20, ప్రజాపాలన ప్రతినిధి:హెచ్ పీ సీ ఎల్, హెచ్ పీ గ్యాస్ ( యస్ వీ యస్ గ్యాస్) ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం న్యూ గ్యాస్ కనెక్షన్ మేళా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా గ్యాస్ ఏజన్సీ యజమాని మల్యాల భారతీ బాయి మాట్లాడుతూ కొత్త కనెక్షన్లు వెంటనే మంజూరు చేసి అప్పటికప్పుడు గ్యాస్ సిలిండర్లు, స్టౌవ్, రెగ్యులేటర్, ఇచ్చి కనెక్షన్లు ఇస్తామన్నారు. అంతేగాకుండా సింగిల్ సిలిండర్ ఉన్న వారికి డబుల్ సిలిండర్, స్టౌవ్, సేఫ్టీ వైర్ అందరికీ అందుబాటులోకి తెచ్చామన్నారు. గ్యాస్ వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, సిబ్బంది తో పాటు పెద్ద ఎత్తున వినియోగదారులు పాల్గొన్నారు.

## పంట వివరాల నమోదు సర్వే



ఇబ్రహీంపట్నం, జూలై 20 ( ప్రజాపాలన ప్రతినిధి ): మండలంలోని వర్షకొండ క్లస్టర్ పరిధిలో ఉన్న ఎర్ర పూర్ గ్రామంలో ఉన్నటువంటి పంట వివరాలు నమోదు సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా ఏ ఈ ఓ శ్యామ్ కుమార్, మాట్లాడుతూ వర్ష కొండ క్లస్టర్ పరిధిలోగల ప్రతి రైతు తమ యొక్క పంట వివరాలు నమోదు చేసుకోవాలని కోరాడు ఈ కార్యక్రమంలో, నాయకులు జవహర్ లాల్, రైతు బంధు సమితి అధ్యక్షుడు వెంకట నర్సయ్య,మరియు రైతులు పాల్గొన్నారు.

## గ్రామాలను సందర్శించిన ఎంపీడీవో...



సారంగాపూర్, జులై 20 (ప్రజాపాలన ప్రతినిధి ): సారంగాపూర్ మండలంలోని లచ్చునాయక్ తండా వేడారం తండా గ్రామాల్లో కరోనా మరియు వైరల్ ఫీవర్ భారిన రోగులకు ఎంపీడీఓ జె. పుల్లయ్య మందులను పంపిణీ చేశారు. కరోనాతో బాధపడుతున్న రోగులు హోంక్వారంటైన్ లో ఉండి కోలుకున్నారని కరోనా సోకిన వారు ధైర్యంగా ఉండాలను వారికి మనోధైర్యాన్నీ ఇస్తు ఎంపీడీఓ సలహాలు సూచనలు ఇచ్చారు.


# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |

## బౌద్ధం - సోషలిజం

# సోషలిజం అంటే ఏమిటి?



- బి ఎస్ రాములు
సెల్: 8331966987

(పద్నాలుగవ భాగం)

మార్క్సిజం సైద్ధాంతికంగా ప్రపంచవ్యాప్తంగా విజయం సాధించింది:

మార్క్సిజం సైద్ధాంతికంగా ప్రపంచవ్యాప్తంగా విజయం సాధించింది. యుద్ధంలో విజయం సాధించినంత మాత్రాన లోపాలు యేవీ లేనట్టు కాదు. యుద్ధ విజయానంతరం జరిగిపోయిన లోపాలను కూడా విశ్లేషించుకోవడం, అనేక రకాలుగా ఉపయోగపడుతుంది.

మార్క్సిజం పట్ల సానుకూలురు పూర్తిగా సమర్థిస్తూ విశ్లేషించారు. అందుకు భిన్నంగా ఎదురు నిల్చున్న అంశాలను మెడలు వంచి మార్క్సిజానికి అనుకూలంగా మెడలు వంచి వర్గీకరించారు. వక్రీకరించారు. సత్యాన్ని చూడ నిరాకరించారు. మార్క్సిజానికి భిన్నంగా ఆలోచించేవారు మార్క్సిజంలోని తత్వాన్ని, తర్కాన్ని లోపాలు ఎత్తిచూపి, వ్యతిరేకించారు తప్పితే అందులోని బలాన్ని, నూతన అంశాలను స్వీకరించ లేకపోయారు. నిజానికి మార్క్సిజం ఆచరణ అనేక వైఫల్యాలను ఎదుర్కొన్నది. ఇప్పటికీ అనేక వైఫల్యాలు ఎదురవుతున్నాయి. రష్యా, చైనాల్లో సోషలిజంగా పిలువబడిన వ్యవస్థ స్థానంలో తిరిగి పెట్టుబడిదారీ, ప్రజాస్వామ్య వ్యవస్థలు ఏర్పడ్డాయి. మిశ్రమ ఆర్థిక వ్యవస్థను నెలకొల్పుకున్నాయి. అలా మార్క్సిజం ప్రతిపాదించిన సోషలిస్టు వ్యవస్థ ప్రయోగాలు దశాబ్దాల తర్వాత మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా మలుపు తిరిగాయి. సోవియట్ యూనియన్ 1918లో సోవియట్ యూనియన్‌గా ఏర్పడి, 1985లో 13 దేశాలుగా విడిపోయి ప్రజాస్వామ్య దేశాలుగా మారిపోయాయి. ఇది రాజకీయ ఉద్యమాల పరిణామం. వీటికి మూలాలు మార్క్సిస్టు తత్వశాస్త్రంలో, రాజకీయ అర్థశాస్త్రంలో ఉన్నాయి. వాటిని పరిశీలించడం ద్వారా మానవీయ సమాజాన్ని నిర్మించుకోవడం కోసం చేసిన కృషి మరింత స్పష్టపడుతుంది.

**ఒక మౌలిక పొరపాటు జరిగిపోయింది:**

హెగెల్ నుండి మార్క్స్ మౌలిక తత్వాలను ప్రతిపాదనలను తీసుకోవడంలో ఒక పొరపాటు దొర్లిపోయింది. ఆనాటి అగ్నిపర్వతంలా ఉడుకుతున్న సమాజ స్థితిగతుల్లో తామున్న పరిస్థితుల్లో దాని ప్రాధాన్యతను మార్క్స్, ఎంగెల్స్‌లు గుర్తించలేకపోయారు. అదే ఒరవడి సాగి లెనిన్, స్టాలిన్, మావో తదితరులు కూడా పట్టించుకోలేకపోయారు. దానివల్ల మార్క్సిజాన్ని ఆచరణ శాస్త్రంగా, రాజకీయ సామాజిక ఉద్యమంలో, కార్యక్రమాల రూపకల్పనలో ఏకపక్ష ధోరణులు కొనసాగుతూ వచ్చాయి.

**హెగెల్ చెప్పిన నెగేషన్ సబ్‌లేషన్:**

హెగెల్ నెగేషన్ అనేదాన్ని బాగా నొక్కిచెప్పాడు. అంతే బలంగా సబ్‌లేషన్ అనే దాన్ని కూడా నొక్కిచెప్పాడు. నెగేషన్ అంటే పాతది పోయి కొత్తది రావడం, సబ్‌లేషన్ అంటే పాతది కొనసాగుతూనే కొత్తది పుట్టుకురావడం.

**మోర్గాన్ పరిశోధనలు:**

మోర్గాన్ ప్రపంచంలో అంతదాకా ఎవరూ చేయని మహత్తర పరిశోధన చేసి పురాతన సమాజం అనే వందల పేజీల గ్రంథం రాశారు. ఇది మానవాళి పరిణామానికి సంబంధించింది. మోర్గాన్ పరిశోధనలను ఆధారం చేసుకొని ఎంగెల్స్ కుటుంబం వ్యవస్థ, రాజ్యం పుట్టుక విశ్లేషణలు రాశారు.

**మోర్గాన్, డార్విన్, ఎంగెల్స్ సూత్రీకరణలు:**

డార్విన్ ప్రకృతి పరిణామం బాగా పరిశీలించి పరిణామ శాస్త్రం రాశారు. ఈ రెండూ అద్భుతమైన పరిశోధనలు. హెగెల్ చేసిన నెగేషన్ అనేది డార్విన్ పరిశోధనలో ఒక అంశంగా కనపడుతుంది. మోర్గాన్ పురాతన సమాజంలోని అంశాలను, సూత్రీకరణలను స్వీకరించి ఎంగెల్స్ కుటుంబ వ్యవస్థ, రాజ్యం, పుట్టుక అనే పెద్ద సమీక్ష వ్యాసాన్ని రాశాడు. అది పుస్తకంగా చలామణిలో ఉంది. కుటుంబం, ఆదిమ సమాజం నుండి, ఘణతెగల సమాజం నుండి పరిణామం చెందుతూ ఉత్పత్తి సాధనాలను, ఉత్పత్తి శక్తులను కనుక్కొన్న కొద్దీ కుటుంబ వ్యవస్థలో చోటు చేసుకున్న పరిణామాలను వివరించారు. డార్విన్ చెప్పిన సర్వైవల్ ఆఫ్ ది ఫిటెస్ట్ అనే సూత్రం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. పరిస్థితులు తనను తాను మార్చుకునేదే నిలుస్తుంది. మార్చుకోలేనిది ప్రకృతిలో నశించిపోయింది. డైనోసార్స్ వంటివి అలా నశించిపోయాయి అని డార్విన్ సూత్రీకరించారు.

ఇలా మోర్గాన్, డార్విన్ పరిశోధనా అంశాలను స్వీకరించి తత్వశాస్త్రంలో హెగెల్ చెప్పిన కొన్ని సూత్రాలను తీసుకొని వాటిని, వీటిని సంశ్లేషించారు మార్క్స్, ఎంగెల్స్‌లు.

**నెగేషన్ సబ్‌లేషన్:**

హెగెల్ చెప్పిన పాతది ఉంటుంది, కొత్తదీ ఉంటుంది అనే మరో అంశాన్ని ఇలా సమన్వయించడంలో స్వీకరించడాన్ని మర్చిపోయారు. ఈ లోపం మార్క్సిస్టు తత్వశాస్త్రంలో, తర్కశాస్త్రంలో, గతితర్క భౌతిక వాదంలో చారిత్రక భౌతిక వాదంలో అత్యంత ప్రభావశీలమైన క్యాపిటల్ గ్రంథంలో కమ్యూనిస్టు మ్యానిఫెస్టోలో ప్రపంచ సోషలిజం, కమ్యూనిజం అనే నూతన ప్రతిపాదనల్లో కొనసాగుతూ వస్తున్నది. రాజకీయ కార్యక్రమాల్లో అదే లోపం ప్రత్యక్షంగా ఎదురైంది. ఈ లోపం ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా మార్క్సిజాన్ని సమర్థించేవాళ్ళను, వ్యతిరేకించేవాళ్ళను కొనసాగుతూనే ఉన్నది.

మార్క్స్ కన్నా ముందు వచ్చిన అనేక శాస్త్రాలను తమ దృష్టికి వచ్చిన మేరకు కలుపుకొని స్వీకరించడం, నిరాకరించడం, విమర్శనాత్మకంగా స్వీకరించడం చేశారు. ఆ తర్వాత వచ్చిన తత్వశాస్త్ర వేత్తలు మార్క్స్ చేసినన్ని పరిశోధనలు, విశ్లేషణలు తిరిగి తాము చేస్తూ, తమ నూతన ప్రతిపాదనలను చేసి ఉంటే మార్క్సిజం, తత్వశాస్త్రం, రాజకీయ శాస్త్రాలు, క్యాపిటల్ కుటుంబం, రాజ్యం, పుట్టుక, చారిత్రక భౌతికవాదం, గతితర్క భౌతికవాదం మొదలైనవన్నీ అద్భుతంగా పరిపుష్ఠం చెంది ఉండేవి. ఈ పని జరగలేదు. రాజకీయాలకు, మార్క్సిస్ట్ తత్వశాస్త్రమే క్యాపిటల్‌ను ఫ్రెంచి రెవెల్యూషన్ గుణపాఠాలుగా చెప్పిన అంశాలుగా ఆయా దేశాల్లో ముందుకు సాగారు. రష్యా, చైనా వంటి దేశాల్లో అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చాక మరింత గొప్పగా వాటిని ప్రచారం చేశారు.

**సర్వైవల్ ఆఫ్ ది ఫిటెస్ట్ - డార్విన్ సూత్రం:**

తొండ ఒకనాటి డైనోసార్స్ అవశేషమని భావించారు. అలా నశించి పోగా, మిగిలినవి తమను తాము మార్చుకుంటూ కొనసాగుతూ వస్తున్నాయి. జంతువులు, పక్షులు, వృక్షాలు, క్రిమీకీటకాలు ఇలా కొద్దికొద్దిగా ప్రకృతిలో వచ్చే మార్పులను అనుసరించి తమను తాము మార్చుకుంటూ కొనసాగుతూ వచ్చాయి. మానవులు కూడా వారి శరీర నిర్మాణం, మెదడు అలా పరిస్థితులకు అనుకూలంగా మారుకుంటూ, మార్చుకుంటూ వచ్చింది. దీన్ని ఆంత్రోపాలజీ శాస్త్రంగా ప్రత్యేక శాస్త్రంగా రూపొందించారు. ఇలా ఒక శాస్త్రం అనేక శాస్త్రాలుగా విస్తరించాయి.

**ఒక ఆలోచన అనేక శాస్త్రాల్లోకి...:**

ఒక తర్కం, ఒక తత్వం అనేక శాస్త్రాల్లోకి ప్రవహించింది. అలా మార్క్స్ రాసిన క్యాపిటల్‌లో హెగెల్ తత్వశాస్త్రం, తర్క శాస్త్రం ప్రవహించింది. హెగెల్ నుంచి మార్క్స్ నెగేషన్ ఒక్కటే తీసుకున్నారు. సబ్‌లేషన్ తీసుకోలేదు. అందువల్ల క్యాపిటల్‌లో మార్క్సిజం యొక్క మొత్తం రచనల్లో, విశ్లేషణాంశాల్లో సబ్‌లేషన్ లోపించింది. పాతది ఉనికిలో ఉంటూనే, కొత్తది కొనసాగుతుంది అనే మాట చెప్పలేకపోయారు. ఆ లోపం మీదనే ప్రపంచ సోషలిజం, ప్రపంచ కమ్యూనిజం ప్రతిపాదనలు నిలబెట్టారు. **లెనిన్ నూతన అధ్యాయాలు:**

లెనిన్ 1905 విప్లవం విఫలమైన తర్వాత తత్వశాస్త్రాలను, రహస్య జీవితంలో విస్తృతంగా అధ్యయనం చేశారు. అనేక నూతన ప్రతిపాదనలను, అవగాహణలను, ఆయన మనస్సులో కలిగాయి. వాటిని పూర్తిస్థాయి శాస్త్రాలుగా చర్చించలేరు. వాటిని ఆయన గమనించిన అంశాలను అవే పుస్తకాల్లో నోట్స్‌గా రాసుకున్నారు. వాటిని సోవియట్ యూనియన్ లెనిన్ ఫిలాసఫికల్ నోట్‌బుక్స్ అనే పేరిట 35వ సంపుటిగా ప్రచురించారు. అందులో హెగెల్ తర్క శాస్త్రం, తత్వశాస్త్రం అర్థం కాకుండా, ఒక 50 యేళ్ళు పోతే క్యాపిటల్ ప్రపంచంలో ఎవరికీ అర్థం కాదన్నమాట అని రాసుకున్నారు. అలాగే మరోచోట వైరుధ్యం కన్నా, సంబంధం ప్రాథమికం అన్న మాట. అని రాసుకున్నారు. రిలేషన్ ఉన్నప్పుడే రెంటిమధ్యన వైరుధ్యం విరుద్ధాంశాల ఐక్యత, పరిణామాత్మక మార్పు, గుణాత్మక మార్పు, నెగేషన్, సబ్‌లేషన్, నెగేషన్ ఆఫ్ నెగేషన్, సబ్‌లేషన్ ఆఫ్ నెగేషన్ పరిణామాలు కొనసాగుతాయి. కానీ, నేటికీ ప్రపంచంలో మార్క్సిస్టులు, మార్క్సిస్టు వ్యతిరేకులు. రెండు క్యాంపులు కూడా కాంట్రడిక్షన్‌ను ప్రధానం చేసి చర్చిస్తుంటారు. రిలేషన్ లేకుండా, కాంట్రడిక్షన్ ఉండే అవకాశం లేదు. ఈ విషయాన్ని మరింత వివరంగా "నేను ఎవరు గతితర్క తత్వదర్శభూమిక" గ్రంథంలో 1991లో వివరంగా రాశాను.

**సబ్‌లేషన్ ప్రాధాన్యత:**

సబ్‌లేషన్ అంటే పరిణామం అని చెప్పవచ్చు. పాతది ఉంటూ, కొత్తది ఎదుగుతూ వచ్చే పరిణామాన్ని సూచించేదే పరిణామ శాస్త్రం. నెగేషన్ అనేది రెవెల్యూషన్ వంటిది. పాతది పోయి, కొత్తది రావడం నెగేషన్ అని చెప్పవచ్చు. ఎవల్యూషన్, ఎగ్రెవెల్యూషన్ రెండూ పరస్పర ఆధారితాలు. పరిణామం గుణాత్మక మార్పుకు దారి తీయవచ్చు. పరిణామం విస్తరించిన కొద్దీ మైనారిటీ మెజారిటీగా మారుతుంది. మొక్క మహా వృక్షమవుతుంది. శిశువులు మానవులుగా, వృద్ధులుగా పరిణామం చెందుతారు. చిన్న కాలువగా మొదలైన నది అనేక వాగులను, ఉపనదులను కలుపుకొని జీవనదిగా విస్తరిస్తున్నది. మార్క్స్, ఎంగెల్స్‌లు వదిలేసిన సబ్‌లేషన్ వారు తత్వశాస్త్రంలో, తర్క శాస్త్రంలో వదిలేసినంత మాత్రాన, లోకాన ఉండకుండా పోదుకదా!. మనం గుర్తించనంత మాత్రాన కళ్లు మూసుకున్నంత మాత్రాన ప్రపంచం మాయమైపోదు. ప్రపంచమంతా డార్విన్ చెప్పిన సర్వైవల్ ఆఫ్ ది ఫిటెస్ట్ అనే పరిశీలన అనుసరించి సబ్‌లేషన్ కొనసాగుతూనే ఉంటుంది. పెట్టుబడిదారీ వ్యవస్థ అలా తనను తాను మార్చుకుంటూ, సబ్‌లేషన్‌గా కొనసాగుతూనే ఉంది.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

## కల్యాణ లక్ష్మీ పథకం చెక్కుల పంపిణీ: ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల, జులై 20 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణంలోని గీతా భవన్ లో పట్టణం, అర్బన్ మండలానికి చెందిన 79 మంది ఆడపడుచులకు కల్యాణ లక్ష్మీ పథకం క్రింద మంజూరైన 79 లక్షల 9వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మున్సిపల్ ఛైర్పర్సన్ డా.బోగ.శ్రావణి ప్రవీణ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్ గౌడ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్, జిల్లా యూత్ అధ్యక్షుడు దావా సురేష్, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువుల అందించిన కే యస్ జి యువసేన



గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామానికి చెందిన షేక్ నసీం సుల్తాన అనే నిరుపేద కుటుంబానికి కే యస్ జి యువసేన సభ్యుల ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం,నిత్యావసర వస్తువులు అందజేశారు ఈ కార్యక్రమంలో కే యస్ జి యువసేన సభ్యులు పోతరాజు సుధాకర్,తుడుం ప్రేమ్ కుమార్, జివన్, సూరి, చిన్న తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రంలో గోసంరక్షణ చట్టాన్ని అమలు చేయాలి



మధిర,జులై 20, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలో గోహత్య పై నిషేధం ఉన్నా కానీ హిందువుల మనోభావాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున గోవధ జరుగుతున్నా ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషిస్తుందని ఖమ్మం జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు కుంచం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని 7వ షెడ్యూలు ప్రకారం జంతు సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఉందని గోవులు, పశువుల సంరక్షణ పై కోర్టుల నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. గో హంతకులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామానికి చెందిన ఓ నిరుద్యోగి నాగేశ్వరరావు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి 30 లక్షల నష్టపరిహారం ఎక్స్ గ్రేషియాఇవ్వాలని మరియు వారి కుటుంబంలో వారి తమ్ముడు రవికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెల్ల రేషన్ కార్డుదారులకు అందరికీ 15 కేజీల బియ్యం ఉచితంగా ఇవ్వాల్సి ఉండగా ప్రభుత్వం ఒక నెల ఇచ్చి రెండవ నెలలో ఇవ్వడం లేదని ఆ ఇచ్చే ఐదు కేజీల బియ్యం కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ గారి ద్వారా వచ్చినవేనని కావున ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం 15 కేజీల బియ్యం ఉచితంగా ఇవ్వాలని జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు డిమాండ్ చేశారు. తెలంగాణ పునరేకీకరణకోసం తెలంగాణ సమాజం ఏకం కావాలని ఒక ప్రకటనలో కోరారు.

## తొలి ఏకాదశిని పురస్కరించుకుని లక్ష తులసి దళ అర్చన



గుమ్మడిదల, జులై 20, ప్రజాపాలన ప్రతినిధి:తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గుమ్మడిదల గ్రామంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో దేవాలయ కమీటీ ఆధ్వర్యంలో వంశపారంపర్యా ధర్మకర్తలు కె వి నర్సింహచార్యులు, కె వి రంగనాథ చార్యులు సమక్షంలో శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామికి ముందుగా ప్రత్యేక పూజలు చేసి, లక్ష తులసి దళ అర్చన కార్యక్రమని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి,ఆలయ కమిటీ అధ్యక్షుడు బాల్ రెడ్డి,వార్డు సభ్యులు కాలకంటి రవీందర్ రెడ్డి,ఆకుల సత్యనారాయణ,ఉత్సవ కమిటీ పడమటి మల్లారెడ్డి, ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, గ్రామ పెద్దలు యడారం లక్ష్మారెడ్డి, మంద బలరాం రెడ్డి,వడ్ల శంకర్,భాస్కర్ రెడ్డి,మహిళా భక్తులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## తెలంగాణ మాల మహానాడు గ్రామ కమిటీ ఎన్నిక

జిన్నారం, జులై 20, ప్రజాపాలన ప్రతినిధి:జిన్నారం మండలం అందూరు గ్రామంలో తెలంగాణ మాలమహానాడు సంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు నీరుడి వీరా స్వామి ఆధ్వర్యంలో తెలంగాణ మాలమహానాడు నూతన గ్రామకమిటీ ఎన్నుకున్నారు.గ్రామ కమిటీ అధ్యక్షులుగా నీరుడిమహేష్,ప్రధానకార్యదర్శి నడిమింట్టి రవికుమార్,ఉపాధ్యక్షుడు కొనిట్టి శివరాజ్,కోశాధికారి బేగరినర్సింలు,సంయుక్త కార్యదర్శి తోట్లయదగిరి,ఆర్గనైజర్ జోగు రామేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..

## వలిగొండ మండలంలో 3గురికి కరోనా పాజిటివ్

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వలిగొండ,వర్కట్ పల్లి,వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మంగళవారం 362 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 3గురికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హోమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్లు సుమన్ కళ్యాణ్,కిరణ్ కుమార్,స్వామి లు తెలిపారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

**- త్రిశక్తి ఆలయంలో ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు**



మెట్ పల్లి, జూలై 20 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆషాడమాసంలో వచ్చే తొలి ఏకాదశి వేడుకలు మంగళవారం మెట్ పల్లిలో కనుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా అన్ని దేవాలయాల్లో దైవదర్శనం కోసం భక్తులు ఉదయం నుంచి బారులు తీరారు. పట్టణంలోని త్రిశక్తి దేవాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు - సరోజ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహాజన్ నర్సింహులు, ద్యావనపల్లి రాజారాం, అన్నం నాగరాజు, బేతు భాస్కర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## మరో రీమేక్ కూడా ఓటీటీ కన్ఫర్మ్!




టాలీవుడ్ లో రూపొందుతున్న చిన్న సినిమాలు మాత్రమే ఇప్పటి వరకు ఓటీటీలో విడుదల అయ్యాయి. సెకండ్ వేవ్ తర్వాత నారప్ప సినిమా ఓటీటీ రిలీజ్ అవ్వడం చర్చనీయాంశంగా మారింది. సెకండ్ వేవ్ తర్వాత ఓటీటీ రిలీజ్ అయిన పెద్ద సినిమాగా నారప్ప నిలిచింది. వెంకటేష్ నటించిన నారప్పకు ప్రేక్షకుల నుండి పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది.నిర్మాతలు పెట్టిన మొత్తంకు ఎక్కువ మొత్తం రావడంతో పాటు పలు కారణాల వల్ల థియేటర్ల కంటే ఓటీటీ రిలీజ్ కు ఎక్కువ మంది నిర్మాతలు మొగ్గు చూపుతున్నారనే వార్తలు వస్తున్నాయి. థియేటర్ రిలీజ్ అయితే ఎంత వసూళ్లు వస్తాయో చెప్పలేని పరిస్థితి. కనుక ఓటీటీ విడుదల చేస్తే మినిమం లాభాలు ఖాయం అని నిర్మాతలు ప్రయోగాలు వద్దని సినిమాలను ఓటీటీ ద్వారా విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారు.నారప్ప సినిమా తో పాటు దృశ్యం.. విరాటపర్వం ఇంకా కొన్ని సురేష్ ప్రొడక్షన్స్ వారి సమర్పణలో రూపొందిన సినిమాలు కూడా ఓటీటీలో వస్తాయని సురేష్ బాబు ఇటీవల ఇంటర్వ్యూలో హింట్ ఇచ్చారు. ఆయన సినిమాల విడుదల విషయంలో తనది తుది నిర్ణయం కాదని.. తమ భాగస్వామ్యులు ఎలా రిలీజ్ కు వెళ్లాలని అనుకుంటే అలాగే మేము వెళ్లాలి తప్ప సొంత నిర్ణయాలు తీసుకోలేమని సురేష్ బాబు అనడంలో మరి కొన్ని సినిమాలు ఓటీటీ ద్వారా విడుదల కావడం ఖాయం అన్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. ఈ సమయంలోనే యంగ్ హీరో నితిన్ నటించిన మాస్ట్రో ను కూడా ఓటీటీ రిలీజ్ చేయబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి.ప్రముఖ ఓటీటీ ఈ సినిమాకు భారీ మొత్తంను కోట్ చేసిందట. పెట్టిన ఖర్చు కంటే ఎక్కువ మొత్తంను సదరు ఓటీటీ వారు ఇచ్చేందుకు సిద్ధం అవ్వడంతో థియేట్రికల్ రిలీజ్ కు అంత బిజినెస్ అయ్యేనో లేదో.. పైగా థియేట్లు ఓపెన్ అయినా మళ్లీ కరోనా థర్డ్ వేవ్ అంటూ వస్తే మాస్ట్రో సినిమా విడుదల మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది.తద్వార బడ్జెట్ భారం మరింతగా పెరుగుతుందని అందుకే ఓటీటీ రిలీజ్ కు వెళ్లాలని నితిన్ అండ్ టీమ్ భావిస్తున్నారట. బాలీవుడ్ మూవీ అంధాదున్ కు రీమేక్ గా రూపొందిన మాస్ట్రో సినిమా అన్ని అనుకున్నట్లుగా జరిగితే ఆగస్టు 15వ తారీకున ఓటీటీ ద్వారా విడుదల అయ్యే అవకాశం ఉందంటున్నారు.నితిన్ కు జోడీగా ఈ సినిమాలో నభా నటేష్ నటించగా మిల్కీ బ్యూటీ తమన్నా కీలక పాత్రలో నటించింది. హిందీ వర్షన్ లో టబు పోషించిన పాత్రను తమన్నా పోషించడం తో పాటు నితిన్ ఈ సినిమాలో గుడ్డి వాడిగా కనిపించబోతున్న నేపథ్యంలో అంచనాలు భారీగా ఉన్నాయి. ఒరిజినల్ వర్షన్ కు భారీగా వసూళ్లు నమోదు అయ్యాయి.కనుక ఈ సినిమా కూడా థియేటర్ ద్వారా వస్తే మంచి వసూళ్లు వచ్చేవి అని కొందరి అభిప్రాయం. కాని కరోనా భయం ఇంకా ఉండటం వల్ల జనాలు థియేటర్లకు వచ్చేది అనుమానమే అందుకే మాస్ట్రో నిర్ణయం సరైనదే అని కొందరు అంటున్నారు.

### కన్నమ్మ కు నారప్ప మరికొన్ని అవకాశాలు తెచ్చిపెట్టేనా..?



విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ "నారప్ప" ఓటీటీ వేదికగా ప్రేక్షకుల ముందుకి వచ్చింది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం.. తమిళ 'అసురన్' చిత్రానికి అఫీసియల్ రీమేక్ అనే సంగతి తెలిసిందే. నారప్ప పాత్రలో వెంకటేష్ - ఆయన భార్య సుందరమ్మ పాత్రలో ప్రియమణి.. పెద్ద కొడుకుగా కార్తీక్ రత్నం.. ఇలా అందరూ తమ పాత్రలకు న్యాయం చేశారనే ఫీడ్ బ్యాక్ వస్తోంది. అదే సమయంలో ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లో వెంకీ కి జోడీగా నటించిన అమ్ము అభిరామి గురించి కూడా మాట్లాడుకుంటున్నారు.'అసురన్' చిత్రంలో ధనుష్ సరసన మరియమ్మ పాత్రలో నటించిన అమ్ము అభిరామి.. ఇప్పుడు తెలుగు 'నారప్ప' సినిమాలో కన్నమ్మ గా కనిపించింది. 20 ఏళ్ల అభిరామి.. సీనియర్ హీరో వెంకటేష్ కి జోడీగా కుదరలేదనే కామెంట్స్ వచ్చినా.. తన పాత్ర వరకు బాగా చేసిందనే ప్రశంసలు దక్కుతున్నాయి. తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న అమ్ము కు 'నారప్ప' మొదటి సినిమా కాదు. ఆల్రెడీ డబ్బింగ్ సినిమాలతో పరిచయం అవడమే కాకుండా.. తెలుగులో డెబ్యూ మూవీ కూడా చేసింది.తమిళ అమ్మాయి అయిన అమ్ము అభిరామి.. విజయ్ హీరోగా రూపొందిన 'ఏజెంట్ భైరవ' అనే డబ్బింగ్ సినిమాలో చిన్న పాత్రతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఆ తర్వాత 'ఖాకీ' 'గ్యాంగ్' చిత్రాల్లో నటించిన అభిరామి.. తమిళ 'రాచ్చసన్' సినిమాతో మెప్పించింది. తెలుగు 'రాక్షసుడు' సినిమాలో హీరో మేనకోడలి పాత్ర పోషించి గుర్తింపు తెచ్చుకుంది. ఈ క్రమంలో వచ్చిన 'అసురన్' సినిమాతో బాగా ఫేమస్ అయింది.ఈ ఏడాది ప్రారంభంలో (ఫాదర్ - చిట్టి - ఉమ - కార్తీక్) సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో అమ్ము గురించి ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. ఈ క్రమంలో ఇప్పుడు 'నారప్ప' చిత్రంతో మరోసారి పలకరించింది. తన అభినయంతో తమిళ ప్రేక్షకులను మెప్పించిన అమ్ము అభిరామికి.. నారప్ప తెలుగులో మరిన్ని అవకాశాలు తెచ్చిపెడతాడేమో చూడాలి. ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం మణిరత్నం తెరకెక్కిస్తున్న 'నవరస' వెబ్ సిరీస్ లో సినిమాలో కీలక పాత్రలో నటిస్తోంది.

### "పుష్ప" రూమర్స్ పై క్లారిటీ ఇచ్చిన ప్రముఖ నటుడు.!



ప్రస్తుతం స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న లేటెస్ట్ చిత్రం "పుష్ప". భారీ అంచనాలు నెలకొల్పుకున్నా ఈ చిత్రం పాన్ ఇండియన్ లెవెల్లో రచ్చ చెయ్యడానికి సిద్ధం అవుతుంది. అయితే ఈ సినిమాలో సుకుమార్ క్యాస్టింగ్ పరంగా కూడా ఎంత పక్కాగా ఉంటారో తెలిసిందే..మరి లేటెస్ట్ గా ఈ చిత్రంలో ప్రముఖ టాలెంటెడ్ నటుడు అనీష్ కురువిల్లా కూడా ఒక కీలక పాత్రలో నటిస్తున్నారని పలు ఊహాగానాలు వైరల్ కాగా వాటికి అనీష్ చెక్ పెట్టారు. తనపై వస్తున్న ఈ ఊహాగానాల్లో ఎలాంటి నిజం లేదని తెలిపాడు. అలాగే సుకుమార్ దర్శకత్వంలో నటించాలని తనకి కూడా ఉందని కానీ ఈ సినిమాలో మాత్రం తాను నటించడం లేదని క్లారిటీ ఇచ్చారు. ఇక ఈ భారీ చిత్రం రెండు పార్టులకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్నారు.

## సుధీర్ బాబు రిలీజ్ చేసిన హిమజ హారర్ థ్రిల్లర్ "జ" ట్రైలర్..!





'బిగ్ బాస్' తెలుగు సీజన్-3 రియాలిటీ షో తో పాపులారిటీ తెచ్చుకున్న అందాల ముద్దుగుమ్మ హిమజ.. ఇంతముందు 'ఉన్నది ఒకటే జిందగీ' 'నేను శైలజ' 'నెక్స్ట్ నువ్వే' 'ధృవ' 'మహానుభావుడు' 'స్పైడర్' వంటి సినిమాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మెప్పించింది. తన అందంతోనే కాదు అభినయంతోనూ ప్రేక్షకులను అలరించిన హిమజ.. ప్రస్తుతం బుల్లి తెర షోస్ - టీవీ సీరియళ్లు సినిమాలతో బిజీగా గడుపుతోంది. ఈ క్రమంలో "జ" అనే హారర్ థ్రిల్లర్ లో ప్రధాన పాత్ర పోషిస్తోంది హిమజ. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ - సాంగ్స్ ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో తాజాగా సినిమాకు సంబంధించిన ట్రైలర్ ను హీరో సుధీర్ బాబు లాంచ్ చేసి చిత్ర యూనిట్ కి విషెస్ అందజేశారు."జ" ట్రైలర్ లో ఓ హాంటెడ్ హౌస్ చూపిస్తూ.. ఆ ఇంట్లో ఉంటున్న హిమజ ను ఏదో అదృశ్య శక్తి వెంటాడుతున్నట్లు చూపించారు. భయాన్ని కలిగించడానికి అన్ని హారర్ సినిమాలో ఉండే ఎలిమెంట్స్ ని ఇందులోనూ చూపించే ప్రయత్నం చేశారు. వింతగా బిహేవ్ చేస్తున్న హిమజ ను తన భర్త.. డాక్టర్ వద్దకు తీసుకొనిపోగా.. ఇంట్లో ఏదో ఉన్నట్లు చెబుతుంది. మరి ఆ ఇంట్లో ఉన్న అదృశ్య శక్తి ఏంటి? హిమజ ను ఎందుకు వెంబడిస్తోంది? దీని వెనకున్న అసలు కథ ఏంటి? అనేది తెలియాలంటే సినిమా చూసి తెలుసుకోవాల్సింది.'జ' చిత్రంలో ప్రతాప్ రాజ్ - 'జబర్దస్త్' సుడిగాలి సుధీర్ - గెటప్ శ్రీను - ఫణి లతో పాటుగా ప్రీతి నిగమ్ - ఛత్రపతి శేఖర్ ఇతర ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సైది రెడ్డి చిట్టెపు దర్శకత్వం వహించారు. జైదుర్గా ఆర్ట్స్ బ్యానర్ పై గోవర్ధన్ రెడ్డి కందుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వేంగి సంగీతం సమకూర్చగా.. శివ కుమార్ సినిమాటోగ్రఫీ అందించారు. ఆనంద్ పవన్ ఎడిటింగ్ వర్క్ చేశారు. త్వరలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. హిమజ తొలిసారి లీడ్ రోల్ చేస్తున్న ఈ హారర్ చిత్రం 'జ'.. ఎలాంటి ఆదరణ దక్కించుకుంటదో చూడాలి.

## ఆగస్ట్ 6న థియేటర్ల లో విడుదల కానున్న "క్షీరసాగర మథనం"



సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అనిల్ పంగులూరి దర్శకత్వం లో తెరకెక్కిన చిత్రం క్షీరసాగర మథనం. ఈ చిత్రం ను పలు సాఫ్ట్ వేర్ కంపెనీల్లో పని చేస్తున్న యువకులు రూపొందించారు. అయితే ఈ చిత్రం అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని వచ్చే నెల ఆగస్ట్ 6 వ తేదీన థియేటర్ల లో విడుదల కాబోతుంది. మానవ సంబంధాల నేపథ్యం లో ఏడు పాత్రల తాలూకు భావోద్వేగాలను తెరకెక్కిస్తూ రూపొందుతున్న ఈ చిత్రం లో మానస్ నాగులపల్లి, బ్రహ్మాజీ తనయుడు సంజయ్ కుమార్ లు హీరోలు గా నటించారు.అయితే ఈ చిత్రం లో హీరోయిన్ గా అక్షత సోనావని నటిస్తుండగా, ప్రతినాయక పాత్రలో ప్రదీప్ రుద్ర నటిస్తున్నారు. ఈ చిత్ర దర్శకుడు అనిల్ మాట్లాడుతూ, శేఖర్ కమ్ముల, దేవ కట్టా, మధుర శ్రీధర్ రెడ్డి వంటి సాఫ్ట్ వేర్ టర్న్ డైరెక్టర్స్ ను స్ఫూర్తిగా తీసుకుని సాఫ్ట్ వేర్ రంగం లో ఉన్న కొందరు లైక్ మైండెడ్ ఫ్రెండ్స్ క్షీర సాగర మథనం రూపొందించాం అని అన్నారు. ఈ చిత్రం ఆగస్ట్ 6 న థియేటర్ల లో విడుదల చేస్తున్నట్లు తెలిపారు.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989